## గణతంత్ర వేడుకలకు బైడెన్!..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 : న్యూఢిల్లీ: వచ్చే ఏడాది జనవరిలో జరగబోయే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్‌ను ప్రధాని మోదీ ఆహ్వానించారు. ఈనెల రెండో వారంలో ఢిల్లీలో జరిగిన జీ20 శిఖరాగ్ర సదస్సులో భాగంగా బైడెన్‌తో ద్వైపాక్షిక చర్చల సందర్భంగా ఆయనను రిపబ్లిక్‌డే వేడుకకు మోదీ ఆహ్వానించారని భారత్‌లో అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి వెల్లడించారు. అయితే, భారత్ ప్రతీ ఏడాది గణతంత్ర వేడుకలకు ప్రపంచ దేశాల నేతలను ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 2015లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా కూడా భారత్ ఆహ్వానాన్ని అంగీకరించి గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇప్పుడు బైడెన్ కూడా మోదీ ఆహ్వానాన్ని అంగీకరిస్తే.. గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అమెరికా రెండో అధ్యక్షుడిగా బైడెన్ నిలుస్తారు.

## రైల్వే కూలీగా రాహుల్ గాంధీ..!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 : కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ రైల్వే కూలీ అవతారం ఎత్తారు. ఎర్రచొక్కా ధరించి కొద్ది సేపు వారితో కలిసి మూటలు మోసారు. ఈ ఘటన ఢిల్లీలో జరిగింది. సమాజంలో విభిన్న వర్గాలు, వృత్తులవారి సాధకబాధకాలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే లారీలో ప్రయాణించి డ్రైవర్ల కష్టాలు.. వరి నాట్లు వేసి రైతుల బాధలు స్వయంగా తెలుసుకున్న రాహుల్ గాంధీ మరో అడుగు ముందుకేసి ఈసారి రైల్వే కూలీల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకునే ప్రయత్నం చేశారు. అందరినీ ఆశ్చర్యపరుస్తూ రైల్వే కూలీగా మారిపోయారు. ఢిల్లీలోని ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్‌లో కూలీలతో రాహుల్ గాంధీ గురువారం ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు ఎదుర్కొంటున్న సవాళ్లను స్వయంగా పరిశీలించారు. అనంతరం రైల్వే కూలీల ట్రేడ్‌మార్క్ రెడ్ టీషర్ట్ ధరించారు. తలపై లగేజీ పెట్టుకుని కొంత దూరం మోశారు. రైల్వే కూలీల సమస్యలు కూడా వినాలని కొన్ని నెలల క్రితం అభ్యర్థించడంతో రాహుల్ గురువారం వారి దగ్గరకు వెళ్లారు. ఇదిలా వుండగా భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ విభిన్న వర్గాల సమస్యలను తెలుసుకున్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు విభిన్న వర్గాలను కలిసి మాట్లాడిన విషయం తెలిసిందే.

## వచ్చే జనవరిలో పాకిస్థాన్ ఎన్నికలు

ఇస్లామాబాద్, సెప్టెంబర్ 21 : పాకిస్థాన్లో సార్వత్రిక ఎన్నికలు వచ్చే ఏడాది జనవరి చివరి వారంలో జరగనున్నాయి. ఈ మేరకు పాక్ ఎలక్షన్ కమిషన్(ఈసీపీ) గురువారం ప్రకటించింది. నియోజక వర్గాల పునర్విజనపై ఈసీపీ ఇప్పటికే కసరత్తు చేసింది. ఈ నెల 27న మొదటి లిస్టును విడుదల చేయనుంది. డీలిమిటేషన్ మొదటి లిస్టుపై అభ్యంతరాలను స్వీకరించిన తర్వాత నవంబర్ 30న తుది జాబితాను విడుదల చేయనున్నారు. ఆ తర్వాత దాదాపు 54 రోజులపాటు ఎన్నికల ప్రచారానికి సమయం కేటాయించారు. 2024 జనవరి చివరి వారంలో పోలింగ్ జరగనున్నట్లు ఈసీపీ స్పష్టం చేసింది. పాకిస్థాన్లో జాతీయ సభ ఆగష్టు 9న గడువుకు ముందే రద్దు చేయబడింది. డీలిమిటేషన్, జనగణన ప్రక్రియ పూర్తి అయిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని షహబాజ్ నేతృత్వంలోని గత ప్రభుత్వం నిర్ణయించింది. అయితే.. ప్రభుత్వం రద్దు అయిన 90 రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. కానీ సమయం దాటిపోతున్నందున డీలిమిటేషన్ ప్రక్రియకు గడువు కుదించాలని రాజకీయ పార్టీలు ఈసీపీపై ఒత్తిడి పెంచాయి. కానీ ప్రక్రియ పూర్తి కావడానికి కనీసం నాలుగు నెలలు పడుతుంది.

## ఓటరు నమోదుకు ఆధార్ తప్పని సరికాదు



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 : ఓటరు నమోదుకు ఇకపై ఆధార్ కార్డు తప్పని సరి కాదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇందుకోసం ఫారం 6, 6బిలలో అవసరమైన మార్పులు చేస్తామని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇప్పటికే దాదాపు 66కోట్ల ఆధార్ కార్డులను ఎన్నికల కార్డుతో అనుసంధానం చేశామన్న ఎన్నికల సంఘం.. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్ట్రోరల్స్ సవరణ రూల్స్ 2022 ప్రకారం ఆధార్ తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని న్యాయమూర్తులు జెబి పార్దీవాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం ఓటరు జాబితాలను ఖరారు చేసే ప్రక్రియలో ఇప్పటికే 66 కోట్లకు పైగా ఆధార్ నంబర్లను అప్లోడ్ చేసినట్లు తెలియజేసింది. అంతేకాకుండా 2022 రూల్స్‌ని రూల్ 26-బి ప్రకారం ఆధార్ నంబర్ను సమర్పించడం తప్పనిసరి కాదని.. 'ఫారమ్లలో స్పష్టమైన మార్పుల' గురించి పరిశీలిస్తున్నట్లు ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు సమర్పించింది. ఎన్నికల ప్రయోజనం కోసం ఫారం-6 (కొత్త ఓటర్ల కోసం దరఖాస్తు ఫారం) మరియు ఫారం-6బి (ఆధార్ నంబర్ సమాచార లేఖ)లను సవరించాలని ఉఇని ఆదేశించాలని కోరుతూ కాంగ్రెస్ తెలంగాణ విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జి.నిరంజన్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్లో ఓటర్ల ఆధార్ నంబర్లను సేకరించాలని ఈసీ తన అధికారులను పట్టుబట్టిందని, రాష్ట్ర అధికారులు గ్రామం, బూత్ స్థాయి అధికారులు ఓటర్ల నుంచి ఆధార్ నంబర్ సేకరించాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు.

## తీర్పు వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

కస్టడీకి ఇవ్వాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చాలని కోరారు. పోలీసు కస్టడీ పేరుతో విచారణ చేసి, ఆ వివరాలను ఎంపిక చేసుకున్న ఛానళ్ల ద్వారా ప్రచారం చేసి ప్రజల్లో చంద్రబాబు ప్రతిష్ఠను దెబ్బతీయాలనే లక్ష్యంతో దర్యాప్తు సంస్థ వ్యవహరిస్తోందన్నారు. సీఐడీ తరపున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, ప్రత్యేక పీపీ వివేకానంద వాదనలు వినిపించారు. అరెస్టు అనంతరం పూర్తిస్థాయిలో విచారించడానికి తగిన సమయం లేదన్నారు. పోలీసు కస్టడీలో విచారణ చేస్తే తప్పేముందని ప్రశ్నించారు. విచారణకు సహకరించాలని ఇద్దరికి నోటీసు ఇస్తే విదేశాలకు వెళ్లిపోయారని, షెల్ కంపెనీలకు మళ్లించిన ప్రజాధనం ఎవరికి చేరింది అనేది ఇంకా తేల్చాల్సి ఉందని చెప్పారు. ఇది రూ.371 కోట్ల ప్రజాధనం వ్యవహారం అన్నారు. వాస్తవాలు వెలికితీయాలంటే పోలీసు కస్టడీలో విచారణ అవసరం అన్నారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి నిర్ణయాన్ని గురువారానికి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. చంద్రబాబు క్వాష్ పిటిషన్ హైకోర్టులో ఉన్నందున ఏసీబీ కోర్టు తీర్పును గురువారం నుంచి శుక్రవారానికి వాయిదా వేశారు.

# అంతా సస్పెన్షన్ల పర్వం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ టీడీపీ సభ్యులను రెచ్చగొట్టారు. దీంతో అటు నుంచి కూడా గట్టి రియాక్షన్ వచ్చింది. చంద్రబాబు అక్రమ అరెస్టులపై చర్చ జరపాలని టీడీపీ పట్టుబట్టారు. స్పీకర్ పోడియంను చుట్టుముట్టారు. ఈ గందరగోళం మధ్యే ప్రశ్నోత్తరాలు కొనసాగించే ప్రయత్నం చేశారు. టీడీపీ సభ్యులు మాత్రం వెనక్కి తగ్గలేదు. స్పీకర్ పోడియం వద్దే నినాదాలు చేస్తూ నిల్చున్నారు. టీడీపీ సభ్యులకు వైసీపీ ఎమ్మెల్యేలు ఉండవల్లి శ్రీదేవి, కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా మద్దతు ప్రకటించారు. స్పీకర్ వద్దకు వెళ్లి నినాదాలు చేశారు. టీడీపీ సభ్యుల తీరుపై మొదట మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. టీడీపీ సభ్యులు కోరుతున్నట్టు అన్నింటిపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అయితే ప్రోపర్ ఫార్మెట్‌లో వస్తే అన్నింటిపై డిస్కషన్ చేద్దాం అన్నారు. అయినా టీడీపీ సభ్యులు వెనక్కి తగ్గలేదు. ఇంతలో మంత్రి అంబటి రాంబాబు లేచి మాట్లాడటంతో పరిస్థితి ఒక్కసారిగా హీట్ ఎక్కింది. టీడీపీ సభ్యులను ఉద్దేశిస్తూ మాట్లాడిన అంబటి రాంబాబు... అక్కడ జరుగుతున్న వాటిపై రన్నింగ్ కామెంట్రీ చెప్పారు. స్పీకర్‌పై దాడి చేయడానికి కూడా కొందరు టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇలా వారిని నిలువరించకపోతే రెచ్చగొట్టే ధోరణితో వాళ్లు ఉంటే తమ సభ్యులు కూడా రెచ్చిపోతారంటూ కామెంట్ చేశారు. తమను రెచ్చగొడుతున్నారని... తమ దగ్గరా ఓవరాక్షన్ చేసే వ్యక్తులున్నారు అని అంబటి అన్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే వారిదే బాధ్యత అని హెచ్చరించారు. అక్రమ కేసులు ఎత్తివేయమని ఇక్కడ కాదు అడగాల్సిందని కోర్టుల్లో వాదించాలన్నారు. ఇలా ఆయన కామెంట్ చేస్తూనే బాలకృష్ణ ప్రస్తావన తీసుకొచ్చారు. బాలకృష్ణ తమ వైపు చూసి మీసాలు తిప్పారని... అలాంటి కార్యక్రమాలు సినిమాల్లో పెట్టుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. మీసాలు తిప్పడం కాదని దమ్ముంటే రా అంటూ బాలకృష్ణకు అంబటి సవాల్ చేశారు. రా రా చూసుకుందాం అంటూ గట్టిగా మాట్లాడారు. దీంతో సభలో ఒక్కసారిగా అరుపులు కేకలతో దద్దరిల్లి పోయింది. అంబటి రాంబాబు అలా మాట్లాడుతుండగానే వెనుకే ఉన్న బియ్యం మధుసూదన్ రెడ్డి లేచి టీడీపీ సభ్యుల వైపు వెళ్లడం కనిపించింది. బియ్యం మధుసూదన్ రెడ్డి వెళ్తూ వెళ్తూ టీడీపీ లీడర్లను రెచ్చగొట్టేలా వారి ఎదురుగా తొడకొట్టినట్టు తెలుస్తోంది. ఇరు వర్గాల రెచ్చగొట్టే చర్యల కారణంగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో స్పీకర్ లేచి రెండు చేతులు జోడించి నమస్కారం పెట్టి సభను వాయిదా వేసి వెళ్లిపోయారు. అంతకు ముందు టీడీపీ సభ్యులు పాదయాత్రగా సభకు వచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమ కేసుల్లో అరెస్టు చేశారని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. షెల్ కంపెనీల సృష్టికర్త జగనే అంటూ ప్లకార్డును ఉండవల్లి శ్రీదేవి పట్టుకున్నారు. చంద్రబాబుపై కక్ష యువత భవితకు శిక్ష అంటూ టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు. అదే సమయంలో ఆందోళన సమయంలో అసెంబ్లీ సొత్తును ధ్వంసం చేసిన సభ్యులు వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌ను సమావేశాలు పూర్తి అయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్టు చెప్పారు. అంతేకాకుండా ధ్వంసమైన వస్తువుల డబ్బులను వారి నుంచే రికవరీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఇద్దరిపై చర్యలు తీసుకోవడంపై టీడీపీ సభ్యులు వ్యతిరేకించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇంతలో సభా వ్యవహారాల మంత్రి బుగ్గనరాజేంద్రనాథ్ రెడ్డి లేచి... టీడీపీ సభ్యుల తీరును తప్పుపట్టారు. మిగతా వారి ప్రవర్తన సరిగా లేదని వారిపై కూడా చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు సూచించారు. వెంటనే స్పీకర్ కలుగుజేసుకొని పయ్యావుల కేశవ్‌ను కూడా సమావేశాలు పూర్తి అయ్యేవరకు సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. అనుమతి లేకుండా సభా వ్యవరాహాలను సెల్‌ఫోన్‌లో షూట్ చేస్తున్నారని అధికార పార్టీ సభ్యులు అరవడంతో స్పీకర్ చర్యలు తీసుకున్నారు. సభను ఆర్డర్‌లోకి తీసుకునేందుకు మిగతా 15 మంది సభ్యులను ఒకరోజుపాటు సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు. సస్పెండ్ చేసినప్పటికీ టీడీపీ సభ్యులు బయటకు వెళ్లేందుకు నిరాకరించారు. ప్రభుత్వానికి, స్పీకర్‌కు, సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ చంద్రబాబుపై పెట్టిన కేసులు విత్‌డ్రా చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలా గందరగోళం నడుస్తున్న టైంలో స్పీకర్ సభను టీ బ్రేక్ కోసం వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

## అసెంబ్లీలో టిడిపి సభ్యుల తీరు అభ్యంతరకరం

- సత్యహరిశ్చంద్రుడిలా చంద్రబాబు తీరు
- ఎన్టీఆర్‌పై చెప్పులు వేసినప్పుడు బాలకృష్ణ పౌరుషం ఏదీ
- టిడిపి ఎమ్మెల్యేల తీరుపై మండిపడ్డ వైసీపీ సభ్యులు

అమరావతి, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై అసెంబ్లీలో ప్రతిపక్ష టీడీపీ సభ్యులు వ్యవహరించిన తీరును వైఎస్సార్‌సీపీ తీవ్ర స్థాయిలో ఖండించింది. రాజమండ్రి జైల్లో కూర్చుని చంద్రబాబు తాను సత్యహరిశ్చంద్రుడినని బిల్డప్ ఇస్తున్నాడంటూ ఏపీ ఎమ్మెల్సీ పోతుల సునీత ఎద్దేవా చేశారు. గురువారం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం మీడియా పాయింట్ వద్ద ఆమె మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు స్కిల్ స్కామ్ అవినీతిలో కూరుకుపోయారు. రాజమండ్రి జైల్లో కూర్చుని చంద్రబాబు నేను సత్యహరిశ్చంద్రుడినని బిల్డప్ ఇస్తున్నారు. కోర్టులకు వెళ్లి స్టేలు తెచ్చుకోవడం బాబు నైజం. స్కిల్ డెవలప్ మెంట్ పేరుతో యువతను చంద్రబాబు దోచుకున్నారు. అవినీతి చేయలేదని సోషల్ మీడియాలో చంద్రబాబు ప్రచారం చేయించుకుంటున్నారని అన్నారు. సభలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీరుపైనా ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. సభలో బాలకృష్ణ తీరు చాలా అభ్యంతరకరంగా ఉంది. ఎమ్మెల్యేగా ఏనాడైనా బాలకృష్ణ ప్రజల సమస్యలపై చర్చించాడా?. కక్ష సాధింపుగానే చేయాలంటే.. ఈ నాలుగేళ్లలో ఎప్పుడో చంద్రబాబును అరెస్ట్ అయ్యేవాళ్లు కదా. మీ నాన్న దివంగత ఎన్టీఆర్‌ను చంద్రబాబు వెన్నుపోటు పొడిచినప్పుడు నీ పౌరుషం ఏమైంది?.. మీ నాన్నపై చెప్పులు వేయించినపుడు ఎక్కడికి పోయింది పౌరుషం అంటూ బాలకృష్ణకు చురకలంటించారు.

టీడీపీ నేతలు రచ్చకోసమే అసెంబ్లీకి వస్తున్నారు. ఏదో ఒక కారణంతో సభ నుంచి టీడీపీ నేతలు పారిపోతున్నారు. టీడీపీ నేతలు చర్చకు మాత్రమే సభకు రావాలి కానీ.. రచ్చ కోసం మాత్రం వద్దు. టీడీపీ నేతలకు ఇదే నా సవాల్. రేపు సభలో స్కిల్ డెవలప్ మెంట్ పైన చర్చిస్తున్నాం. 26 న ఫైబర్ నెట్, 27 ఇన్నర్ రింగ్ రోడ్డు పై చర్చ ఉంది. దమ్ము ధైర్యం ఉంటే టీడీపీ నేతలు చర్చకు రావాలి. సభలో ఈరోజు బాలకృష్ణ నిజమైన సైకోలా కనిపించాడని ప్రభుత్వ విప్,కాపు రామచంద్రారెడ్డి అన్నారు.

సభలో టీడీపీ నేతలు చాలా దారుణంగా వ్యవహరించారు. స్పీకర్ ఛైర్‌కు విలువ ఇవ్వకుండా సభాపతి పట్ల అమర్యాదగా నడుచుకున్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీ పక్షాన చేరి ఓవరాక్షన్ చేశాడు. చంద్రబాబు ప్రజాధనం ఏవిధంగా లూటీ చేశారో కోర్టుకు అందించాం. ఢిల్లీ నుంచి వచ్చిన లాయర్ వాదించినా కేసులో ఆధారాలున్నాయి కాబట్టే న్యాయమూర్తి రిమాండ్ విధించారు. బాలకృష్ణ తొడలు కొడుతూ,మీసాలు తిప్పుతూ రెచ్చగొట్టేలా వ్యవహరించాడు. సినిమాల్లో మాదిరిగా ప్రవర్తించడం దురదృష్టకరం. చంద్రబాబు అరెస్ట్ తర్వాత ప్రజాస్పందన వస్తుందని ఊహించి భంగపడ్డారు. ప్రజల నుంచి స్పందన రాకపోవడంతో పవన్ కళ్యాణ్‌ను తెచ్చుకున్నారు. సభలో ప్రజల హక్కులను కాలరాసేలా టీడీపీ నేతలు వ్యవహరించారని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ అన్నారు. సస్పెన్షన్ తర్వాత కూడా టీడీపీ నేతలు సభా మర్యాదలను పాటించలేదు. పయ్యావుల కేశవులు సెల్ ఫోన్‌తో చిత్రీరించాలని చూశారు. సభ నుంచి బయటికి వచ్చి ప్రజలకు వేరే విధమైన సంకేతాలు ఇవ్వాలన్నదే వారి ప్రయత్నం. టీడీపీ నేతలు మీసాలు తిప్పినా..తొడలు కొట్టినా జనం నమ్మే పరిస్థితి లేదు. చర్చకు రమ్మని కోరితే వచ్చేందుకు టీడీపీ నేతలకు ధైర్యం లేదు. చర్చించేందుకు టీడీపీ నేతల దగ్గర విషయం లేదు. అందుకే సభలో అల్లరి చేస్ బయటికి పోవాలనే గందరగోళం సృష్టించారు. నేటి టీడీపీ నేతల తీరు శాసనసభ చరిత్రలోనే దురదృష్టకరమని అన్నారు.

## వైసీపీని తిప్పి కొట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని నేతలు అభిప్రాయపడ్డారు. సభలో స్పీకర్ ఏకపక్ష తీరును ప్రస్తావించాలని ఎమ్మెల్యేలు నిర్ణయించారు. సభలో వైసీపీ నేతల తీరు చూస్తుంటే భౌతిక దాడులకు దిగే సూచనలు కన్పిస్తున్నాయని పలువురు నేతలు పేర్కొన్నారు. వైసీపీ సభ్యులు ఎంత దుందుడుకుగా వ్యవహరించినా వెనక్కు తగ్గేదే లేదని ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. స్కిల్ అంశంపై సభలో వైసీపీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే.. తమకూ అవకాశమివ్వాలని టీడీపీ కోరనుంది. స్పీకర్ పర్మిషన్ ఇవ్వకుంటే.. బయట పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు టీడీపీ సభ్యులు సిద్ధమవుతోన్నారు. శాసన మండలిలోనూ ఇదే అంశంపై టీడీపీ పట్టు పట్టనుంది. ఇకపోతే అసెంబ్లీలో తెలుగు సినిమా కళాకారులను వైసీపీ ఎమ్మెల్యేలు ఘోరంగా అవమానించారని బాలకృష్ణ ధ్వజమెత్తారు. సినీ రంగం నుంచే ఎన్టీఆర్ అసెంబ్లీకి వెళ్లి ఎందరికో రాజకీయ భిక్ష పెట్టారని ఆయన గుర్తుచేశారు. సభలో తనకు మాత్రమే అవమానం జరగలేదని, మొత్తం తెలుగు సినీ పరిశ్రమని అధికార పార్టీ నేతలు కించపరిచారని ఆరోపించారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబుపై పెట్టిన కేసు అక్రమమని, దీనిపై పోరాటం ఆపేది లేదని బాలకృష్ణ స్పష్టం చేశారు. అసెంబ్లీలో మీసం మెలేసి, తొడ కొట్టిందీ వైసీపీ ఎమ్మెల్యేలేనన్న ఆయన.. తాను చేయని పనిని చేసినట్లు అసత్యాలు సృష్టించారన్నారు. స్పీకర్ చేతా అబద్దాలు చెప్పించారని దుయ్యబట్టారు. మంద బలంతో విర్రవీగుతున్న వైసీపీ ఎమ్మెల్యేలకు తగిన మూల్యం తప్పదన్నారు. ప్రజలే వారికి త్వరలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు




ధ్వజమెత్తారు. చంద్రబాబుపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకొని.. అసెంబ్లీలో సీఎం జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే నినాదంతో అసెంబ్లీకి వెళ్లామని తెలిపారు. ఇవాళ అసెంబ్లీకి ఒక దుర్దినమన్న అచ్చెన్న.. 200మంది మార్షల్స్‌ను పెట్టి సభ జరుపుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు. స్పీకర్ తీరు చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. మంత్రి నేరుగా మీసం మెలేసి బూతులు తిట్టినా ఎలాంటి చర్యలు లేవని దుయ్యబట్టారు. ములాఖాత్, మిలాఖాత్‌లతోనే పుట్టిన పార్టీ వైసీపీ అని ప్రజా పద్దుల కమిటీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. దిల్లీకి సీఎం వెళ్లి ఎవరితో ములాఖాత్, మిలాఖాత్ అవుతున్నారని ప్రశ్నించారు. దశాబ్ద కాలంగా జగన్ ఆస్తుల కేసు ప్రస్తావన రాకపోవడానికి ఏ ములాఖాత్, మిలాఖాత్ కారణమని నిలదీశారు. స్కిల్ కేసులో ఒక్క రూపాయి కూడా పక్కకు పోలేదన్నారు. 144 సెక్షన్, 30ఏ చట్టాలను అసెంబ్లీలోనూ సీఎం జగన్ అమలు చేస్తున్నారని టీడీపీ శాసనసభా పక్ష ఉపనేత నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టుపై వాస్తవాలు తెలియాలంటే.. తమ పవర్ పాయింట్ ప్రదర్శనకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## మద్యపాన నిషేధం హామీ ఓ బూటకం

నరసాపురం, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): నకిలీ మద్యం ఏరులై పారుతున్న చర్యలు తీసుకోవడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మీన మేషాలు లెక్కిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నాసిరకం మద్యం విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో వైసీపీ ప్రభుత్వం ఆటలాడుతోందని పురంధేశ్వరి ధ్వజమెత్తారు. మద్యపాన నిషేధం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో మద్యం సీసాలతో నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం మద్యం సీసాలను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ.. దశలవారీగా సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం మాట తప్పిందన్నారు. మద్యం బాండ్లు తాకట్టు పెట్టి ప్రభుత్వం భారీగా అప్పులు తెచ్చుకుంటోందని విమర్శించారు. ఏపీలో మద్యం మాఫియా చెలరేగిపోతోందని, నకిలీ మద్యం ప్రజలకు ప్రాణాంతకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే రాష్ట్రంలో మద్యం అమ్మకాలపై జగన్‌రెడ్డి పూర్తి నిషేధం విధిస్తామని చెప్పి ఇప్పుడు తుంగలో తొక్కారని పురంధేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యానికి బానిసై అనారోగ్యంతో నరసాపురం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగిని పరామర్శించిన పురంధేశ్వరి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ దుకాణాల్లో మద్యం తాగి అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. అనంతరం ప్రభుత్వ మద్యం దుకాణం దగ్గర మద్యం సీసాలను పగలగొట్టారు. నకిలీ మద్యం సరఫరా చేస్తున్నా సీఎం డౌన్ డౌన్ అంటూ దుకాణం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. గుర్రబల్ల సెంటర్లోని మద్యం దుకాణాన్ని సందర్శించి అమ్మక వివరాలపై ఆరా తీశారు.లక్ష రూపాయలు అమ్మి 7000 రూపాయలకే బిల్లు ఇవ్వడంపై పురందేశ్వరి విస్మయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ.. నకిలీ మద్యాన్ని వెంటనే అరికట్టాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## మీసం మెలేసి తొడ కొట్టిన బాలకృష్ణ

అమరావతి, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా మొదలయ్యాయ. తొలిరోజే సస్పెన్షన్ల పర్వం మొదలయ్యింది. తెలుగుదేశం సభ్యులపై స్పీకర్ తమ్మినేని సీతారాం సీరియస్ అయ్యారు. ముఖ్యంగా బాలకృష్ణ ప్రవర్తన అభ్యంతరంగా ఉందని స్పీకర్ అభిప్రాయపడ్డారు. ఆయన మీసాలు మెలేయడంతోపాటు తొడలు కొట్టారని అన్నారు. అయితే ఇవన్నీ ఆయన మొదటి తప్పుగా భావించి క్షమిస్తున్నట్టు చెప్పుకొచ్చారు. అంతకుముందు గందరగోళం మధ్య సభ వాయిదా పడింది. వాయిదా తర్వాత శాసనస సభ ప్రారంభమైనప్పటికీ ఎలాంటి మార్పు రాలేదు. టీడీపీ సభ్యులు స్పీకర్ పోడియాన్ని చుట్టు ముట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టీడీపీ సభ్యులకు ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు కూడా మద్దతు పలికారు. ఇలా తీవ్ర గందరగోళం మధ్య స్పీకర్ రూలింగ్ ఇచ్చారు. సభ ప్రారంభమైన టైంలో టీడీపీ ఎమ్మెల్యేబాలకృష్ణ చేసిన చర్యలు అభ్యంతరకంగా ఉన్నాయని అన్నారు.. ఆయన మీసాలు మెలేయడం, తొడలు కొట్టడం మంచి సంప్రదాయం కాదని అభిప్రాయపడ్డారు. ఆయన చేసిన చర్యలు తప్పే అయినా మొదటి తప్పుగా భావించి క్షమించి వదిలేస్తున్నట్టు తెలిపారు.

## చంద్రబాబును జైల్లోనే చంపే కుట్ర

- రిమాండ్ ఖైదీ మృతే ఇందుకు సాక్ష్యం
- ఆందోళన వ్యక్తం చేసిన లోకేశ్, రామకృష్ణ
- డెంగ్యూతోనే ఖైదీ మృతి చెందాడన్న డిఐజి

అమరావతి, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): రాజమహేంద్రవరం జైల్లో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏం జరిగినా సీఎం జగన్‌దే బాధ్యతని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ అన్నారు. జైలులో బాబును అంతం చేసేందుకే చంద్రబాబును అరెస్టు చేశారనే అనుమానం ఉందన్నారు. ఈ మేరకు లోకేశ్ ట్వీట్ చేశారు. మా అనుమానాలు ఇప్పుడు బలపడుతున్నాయి. చంద్రబాబును జైల్లోనే చంపేందుకు ప్లాన్ చేస్తున్నారు. ప్రతిపక్ష నేతకు జైల్లో హాని తలపెట్టేలా సర్కారు కుట్ర పన్నుతోంది. జైలులో విపరీతంగా దోమలు కుడుతున్నాయని చెప్పినా సంబంధిత అధికారులు పట్టించుకోవట్లేదన్నారు. జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న రాజమహేంద్రవరం రూరల్ మండలం ధవళేశ్వరానికి చెందిన గంజేటి వీరవెంకట సత్యనారాయణ డెంగీ బారినపడి మరణించారు. చంద్రబాబునూ ఇలాగే చేయాలని సైకో కుతంత్రాలు అమలు చేస్తున్నారు. చంద్రబాబుకు ఏం జరిగినా సైకో జగన్‌దే బాధ్యతని లోకేశ్ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇదిలావుంటే రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం రిమాండ్ ఖైదీ మృతి చెందడంపై ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ధవళేశ్వరంకు 19 ఏళ్ల గంజేటి వీర వెంకట సత్యనారాయణ.. డెంగ్యూతో మృతి చెందారని జైలు అధికారులు తెలిపారు. మృతుడి కుటుంబసభ్యులకు రామకృష్ణ ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రబాబు ఇదే జైలులో ఉండటంతో.. ఈ అంశం తమకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని రామకృష్ణ చెప్పారు. చంద్రబాబుకు జైలులో సరైన రక్షణ కల్పించాలని నందమూరి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీ గంజేటి వీర వెంకట సత్యనారాయణ మృతిపై జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్ స్పందించారు. దోపిడీ కేసులో ఈనెల 6న సత్యనారాయణ జైలుకు వచ్చాడని.. జ్వరం, ప్లేట్‌లెట్లు లక్షన్నరకు పడిపోవడంతో 7న రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చేర్పించామన్నారు. అత్యవసర వైద్య సహాయం కోసం ఈనెల 19న కాకినాడ జీజీహెచ్‌కు తరలించామని డీఐజీ చెప్పారు. డెంగ్యూతో రిమాండ్ ఖైదీ బుధవారం మృతిచెందారని తెలిపారు. జైలులో దోమల నివారణకు సంబంధిత శాఖతో కలిసి చర్యలు చేపట్టామన్నారు. ఫాగింగ్ చేశామని.. ఇవాళ కూడా చేస్తామని చెప్పారు. జైలులో దోమల లార్వా ఆనవాళ్లేమీ లేవని డీఐజీ తెలిపారు.

## చంద్రబాబుది ముమ్మాటికీ అక్రమ అరెస్టే

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 : టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుపై ఆ పార్టీ ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు లోక్‌సభ వేదికగా మరోసారి గళమెత్తారు. ఇంధన రాకెట్ల ప్రయోగాలు చేసిన ఇస్రో మాజీ శావేత్త నంబి నారాయణ్‌ను తప్పుడు కేసులతో ఎలా నిర్బంధించారో తమ నాయకుడ్ని కూడా అలాగే అరెస్టు చేశారన్నారు. ఎంతో మంది యువనాయకులకు స్ఫూర్తినిచ్చిన నాయకుడిపై రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే తప్పుడు కేసులు పెట్టారని చెప్పారు. మరోవైపు రూ.43 వేల కోట్ల దేశ సంపదను దోచుకున్న నాయకుడు.. బెయిల్‌పై వచ్చి 10ఏళ్లయినందుకు కొందరు సంబరాలు చేసుకుంటున్నారని రామ్మోహన్ ఎద్దేవా చేశారు.

**చంద్రబాబు తప్పు చేసే వ్యక్తి కాదు: గడ్కరీ**

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎలాంటి తప్పు చేసే వ్యక్తి కాదని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. గురువారం పార్లమెంట్ వద్ద టీడీపీ ఎంపీ కేశినేని నానితో మాట్లాడిన గడ్కరీ.. చంద్రబాబు యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు మచ్చలేని ప్రజా సేవకుడు. భగవంతుని ఆశీస్సులతో కడిగిన ముత్యంలా కేసు నుంచి బయటపడతారని గడ్కరీ చెప్పినట్టు కేశినేని నాని ట్వీట్ చేశారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన చంద్రబాబు రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న విషయం తెలిసిందే.

# మాజీ ముఖ్యమంత్రిని చంద్రబాబు నాయుడుపై కేసులు ఎత్తేయాలి

• బంగారుపాలెం టిడిపి నాయకులు నిరసన దీక్ష




బంగారు పాల్యం, సెప్టెంబర్ 21, మనం న్యూస్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడము మానుకోవాలని బంగారుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి. జయ ప్రకాష్ గురువారం.తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు పారిఎత్తున టిడిపి నాయకులు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. చేస్తున్న అరాచకులనుత్వరలో అడ్డు కడతామని ఉన్నారు. నారా చంద్రబాబు నాయుడు ని అరెస్ట్ చేసి ఇంతవరకు జైల్లో పెట్టి బెయిల్ రాకుండా చేయడము దారుణంగా ఉందని అన్నారు. 45 సంవత్సరాల చరిత్ర గల మాజీ సీఎంని వయసుగల మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని అక్రమ కేసులు పెట్టి మానుకోవాలని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఎన్ పి జయ ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ అధినేత పైన కచ్చా సాధిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర ప్రజల కోసం నారా చంద్రబాబు నాయుడుకి దక్కిందని అన్నారు.2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేది ఖాయమని. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జనార్ధన్ గౌడ్. కమలాద్ రెడ్డి. మాది సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు.మాజీ. మార్కెట్ చైర్మన్ జయచంద్ర నాయుడు. తగ్గువారు పల్లి వైస్ సర్పంచి లోహన నాయుడు. మాజీ సింగల్ విండో అధ్యక్షులు నాగరాజు నాయుడు. తెలుగు యువత రమేష్. మొగిలి టిడిపి యువ నాయకుడు మంజు. తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వంశి. నాగరాజా. రవి. సుబ్రహ్మణ్యం. అను. రైతు నాయకుడు రాజేంద్ర నాయుడు. జెసిపి శివ. పలువురు సురేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




## ఎంకాం ఫలితాల్లో ఐఆర్ఎం విద్యార్థులు విజయభేరి




కుప్పం, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ సంబంధించి ఐ ఆర్ ఎం ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో విడుదలైన ఎం కాం 3 సెమిస్టర్ ఫలితాల్లో ఐ ఆర్ ఎం పి జీ కళాశాల విద్యార్థులు కుప్పం మొదటి స్థానంలో నిలిచి నట్లు కళాశాల చైర్ పర్సన్ దయానిది తెలిపారు ఎంకాంవిద్యార్థి సదియా తా బుసం 7.23/10 మార్కులు సాధించి పట్టణంలో మొదటి గా నిలిచింది కళాశాల టాపర్ను చైర్మన్ పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందించారు ఎం కాం ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ఐ ఆర్ ఎం ఆణి ముత్యాలు వరుసగా జయంతి, కవిత,ఊహ,ధరణి,శివ పుత్ర, ఇంతటి విజయానికి ఆ పర్నిశలు కృషిచేసిన అధ్యాపక బృదం కు చైర్మన్ దయానిధి ప్రిన్సిపాల్ లక్షి దేవి కృతజ్ఞతలు తెలిపారు

## టీడీపీ ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష




శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం రిలేనిరాహార దీక్ష చేపట్టారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కి నిరసన గా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో ముస్లిం సోదరులుదీక్ష చేపట్టరు.కార్యక్రమం లో పట్టణటీడీపీ అధ్యక్షులు విజయ్ కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెంచయ్య నాయుడు, మైనారిటీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి జిలాని, పట్టణ మైనారిటీ అధ్యక్షులు షఫీ, మైనారిటీ నాయకులు మస్తాన్, కరీం, అస్మాత్,మీర్జా,ఖాద్దర్,సునీమా,ప్రతాప్ రెడ్డి, కంఠ రమేష్, గోపినాథ్, సుబ్బయ్య, శ్రీనివాస్ రెడ్డి, కాసారం రమేష్, ప్రసాద్ నాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నరు.

## మోటార్లు పంపిణీ చేసిన పెద్దిరెడ్డి



సోమల, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందజేసిన మోటార్లను వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి గురువారం చదుంలో పంపిణీ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వం ఉచితంగా బోర్లు వేసిన రైతులకు మోటార్లు పంపిణీ చేయడం నిర్వహించారు. ఈ క్రమంలో ఐదు మంది రైతులకు పైపులు, మోటార్లు, పంపులు, స్టాటర్లు అందజేశారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతులను అన్ని విధాల ఆదుకుంటోందని అన్నారు. ఈ క్రమంలోనే రైతులకు ఉచితంగా బోర్లు వేసి విద్యుత్ కనెక్షన్‌తో పాటు మోటార్లు, పంపులు, పైపులు, స్టార్టర్లు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డికి రైతులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిడి శ్రీనివాసులుతో పాటు రైతులు నాయకులు హాజరయ్యారు.

## కొనసాగుతున్న ఎంఆర్‌పిఎస్ నిరాహార దీక్ష



బంగారుపాలెం, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : చిత్తూరు ఎంఆర్పి రిలే నిరాహార దీక్ష తాసిల్దార్ కార్యాలయం ముం దు మంద మాదిగ కృష్ణ ఆదేశాల మేరకు గురువారం ఎంఎస్పి ని యోజకవర్గ ఇన్చార్జి మాదిగ చేపట్టిన రిలే నిరాహార దీక్షను గత 3. రోజులుగా తహసిల్దార్ కార్యాలయం ముందు ఆహార దీక్ష చేపట్టారు. ఇందులో భాగముగా ఈనెల 18 నుండి 22వ తేదీ వరకు పార్లమెంట్ అత్యవసర సమావేశాల్లో ఎస్సీలకు ఏబిసిడి వర్గీకరణ బిల్లు పెట్టి బిజెపి తాను ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. అలాగే మాదిగల చిరకాల కోరిక ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ.వర్గీకరణ జరిగితే తప్ప తప్ప మాదిగ ఉపకులాలకు సమాన్ న్యాయం జరుగుతుందని దళితులు అందరూ సమానంగా చూస్తామని రాజకీయ పార్టీలకు దళితులకు వర్గీకరణం చేసి సమానం చేరాలని కోరారు. ఎం ఎస్ పి మండల అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ. తప్పనిసరిగా చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమాపతి.ఉష.పార్వతి. చిన్నయ్య. పరదేశి. పలువురు మాది కులస్తులు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో శ్రీ రామచంద్రా ఆసుపత్రి వైద్య సేవలు




తిరుపతి, సెప్టెంబర్ 21, మనం న్యూస్: అక్టోబర్ మూడో వారం నుంచి శ్రీసిటీలో చెన్నైలోని శ్రీ రామచంద్రా ఆసుపత్రి వైద్య సేవలు ప్రారంభం కానుంది. ఈ మేరకు శ్రీసిటీ, శ్రీ రామచంద్ర హాస్పిటల్ భా గస్వామ్యంపై ఇటీవల ఒక ఒప్పందం జరిగింది. శ్రీసిటీ మేనేజింగ్ డై రెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీరామచంద్ర విశ్వవిద్యాలయం ఛాన్స లర్ వి. ఆర్.వెంకటాచలం అవగాహన ఒప్పందం (ఎంఓయు) పత్రాలను మార్చుకోవడం ద్వారా అధికారికంగా తమ భాగస్వామ్యాన్ని ప్రకటించారు. ప్రో-ఛాన్సలర్ ఆర్.వి.సెంగుతువాన్ కూడా ఇందులో పాల్గొన్నారు.శ్రీ రామచంద్రా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.బి.సుదాగర్ సింగ్ అవగాహన ఒప్పందం (ఎంఓయు) గురించి వివరిస్తూ, అనేక బహుళజాతి కంపెనీలకు నిలయమైన శ్రీసిటీ ప్రాంగణంలో అత్యున్నత ఆరోగ్య వైద్య సేవలను అందించడానికి తమ ఆసక్తిని వ్యక్తం చేశారు. ఈ వైద్య కేంద్రంలో 24 గంటలూ డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. అత్యవసర చికిత్సలు, యాక్సిడెంట్లుతో పరిశ్రమలలో ప్రమాదాలకు సంబంధించి కూడా తాము వైద్య సేవలు అందిస్తామన్నారు.శ్రీ రామచంద్రా హాస్పిటల్తో భాగస్వామ్యం గురించి డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ప్రస్తావిస్తూ, శ్రీసిటీకి సంబంధించి ప్రతి అంశంలోను ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించడం తమ లక్ష్యం అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్య సేవల కోసం శ్రీరామచంద్ర ఆసుపత్రిని ఎంచుకున్నామని చెప్పారు. చెన్నైలోని అత్యుత్తమ ఆసుపత్రుల్లో ఇది ఒకటిగా పేర్కొన్న ఆయన, శ్రీసిటీకి మాత్రమే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలకు ఈ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. శ్రీ రామచంద్రా ఆసుపత్రిచే ఈ ప్రాంత వాసులకు మెరుగైన వైద్యం అందుతాయన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. శ్రీసిటీలో గత మూడేళ్లుగా కావేరి ఆసుపత్రి వారు వైద్య సేవలు అందిస్తున్నారు. రానున్న అక్టోబరు 22వ తేదీ నుంచి శ్రీరామచంద్ర ఆసుపత్రి పర్యవేక్షణలో ఇది కొనసాగుతుంది. శ్రీసిటీ ప్రాంతవాసుల ఆరోగ్య అవసరాల మేరకు ప్రైమరీ కేర్, ప్రివెంటివ్ కేర్, ఆక్యుపేషనల్ హెల్త్, పీరియాడిక్ హెల్త్ క్యాంపులు, ఆన్-సైట్ వెల్నెస్ ప్రోగ్రామ్లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్, మెడికల్ ఎక్స్పర్ట్లో వీడియో కన్సల్టేషన్లు, ఫార్మసీ సేవలు మరిన్ని సమగ్రమైన వైద్య సేవలను వీరు అందిస్తారు. శ్రీరామచంద్ర గ్రూప్ చెన్నైలో అత్యాధునిక ఆసుపత్రితో పాటు అత్యుత్తమ వైద్య కళాశాలలు, ప్రపంచ స్థాయి పరిశోధనా కేంద్రాన్ని నిర్వహిస్తోంది.

# ఘనంగా డీకే. ఆదికేశవులు 80వ జన్మదిన వేడుకలు



తొట్టంబేడు, సెప్టెంబర్ 21, మనం న్యూస్: మండలంలోని ఇలగనూరు దివంగత నేత పోతుంగుంట గురవయ్య నాయుడు రైస్ మిల్లు వద్ద దివంగత నేత మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు టీటీడీ బోర్డు చైర్మన్ డీకే ఆదికేశవులు నాయుడు, సతీమణి దివంగత నేత మాజీ శాసన సభ్యులు డీ.కే సత్యప్రభ గార్ల జన్మదిన వేడుకలను వారి మనమడు డాక్టర్ పోతుంగుంట రాజేష్ ఆధ్వర్యంలో 200మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.డాక్టర్ పోతుంగుంట రాజేష్ మాట్లాడుతూ డీకే అ. దికేశవులు నాయుడు, సత్యప్రభ వారి సేవలు మరువలేనివని, ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో వారు చేసిన సేవలు కొనియాడారు. వారు ఎంతో మంది పేద ప్రజలకు సేవచేస్తూ వికలాంగులు వృద్ధులు, విద్యార్థులకు విద్య వైద్యం, ఆరోగ్యం వారి ట్రస్ట్ ద్వారా వారు చేసిన సేవలు చరిత్రలో నిలిచి పోయే విధంగా పేద ప్రజల ఆశీర్వాదాలు అందుకున్నటు వంటి వారి కుటుంబంలో నేను ఒక కుటుంబ సభ్యునిగా ఉండడం పూర్వజన్మ సుకృతం గా బావిస్తూ దివంగత నేత మా తండ్రి పోతుంగుంట గురవయ్య నాయుడు 30సంవత్సరాల సుధీర్ఘ రాజకీయ చరిత్రలో మాజీ మంత్రివర్యులు దివంగత నేత బొజ్జల గోపాలకృష్ణ రెడ్డితో ఉంటూ మచ్చలేని మహా నాయకుడిగా శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం చైర్మన్ గా అవినీతికి తావు లేకుండా ఆయన కడుపులో పుట్టడం నా పూర్వ జన్మ సుకృతంగా బావిస్తూ మా నాన్న అడుగు జాడల్లో ప్రజా సేవకు అంకితం కావాలని ప్రజల మధ్యలో ఉండి ప్రజలకు సేవలు అందించాలని అంకితభావతో మీమధ్యకు రావడం అదృష్టం గా భావిస్తున్నాను.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గోగినేని భాస్కర్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు చింత పట్ల భాస్కర్ నాయుడు,మాజీ జడ్పీటీసీ పుల్లూరు సుబ్బారామయ్య,మాజీ వైస్ ఎంపీపీ చంద్రారెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి చెన్ను రాఘవులు యాదవ్, ఎస్సి సెల్ నాయకులు రత్నయ్య, ఐటీడీపి తొట్టంబేడు మండల నాయకులు కాసరం బాలాజి, మాజీ సర్పంచ్ మునిరత్నం, సుశేఖర్ నాయుడు, సాలి రాజా, మహిళా నాయకురాలు బత్తె మ్మ, రైతు సీనియర్ నాయకులు, భాస్కర్ నాయుడు, రత్నయ్య నాయుడు, మాజీ సర్పంచ్ మధునాయుడు, బీసీ సెల్ నాయకులు కమల్నాధ్, మాజీ పాలసొసైటీ డైరెక్టర్ రామచంద్ర నాయుడు, మెరిమి సుబ్రహ్మణ్యం,ముని తదితర నాయకులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురజాడ అప్పారావుకు ఘన నివాళి



కుప్పం, సెప్టెంబర్ 21, మనం న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు సెప్టెంబర్ 21 వ తేదీన సంఘసంస్కర్త నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. జింకా లక్ష్మినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక సాహిత్యం ఆరంభ కాలంలో సమాజంలోని సాంఘిక దురాచారాలను గ్రాంధిక భాష నుండి ఆధునిక భాషను సంస్కరించుకోవడంలోనూ రచనలు చేసిన వారిలో ఆగ్రఘన్యులు గురజాడ అప్పారావు గారు. ఒక యుగానికి అధ్యుడిగాడిగా భావితరాలకు మార్గదర్శిగా, సమాజానికి హితాన్ని బోధించడంలో తనకు తానే గిట్ట అని గురజాడను కొనియాడారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ శ్రీ వి నారాయణమూర్తి మాట్లాడుతూ గురజాడ వారు రాసిన కన్యాశుల్కం నాటకం బాల్య వివాహాలను నిరోధించడంలోనూ, సతీసహగమనాన్ని రూపుమాపడంలోనూ, అతివృద్ధ వివాహాలను అరికట్టడంలోనూ, వేశ్య లోలత్వాన్ని నిరసించడంలోనూ గురజాడ వారి పాత్ర గొప్పదని కొనియాడారు. అలాగే తెలుగు అధ్యాపకులు డా. ఈ. వాసు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పలమనేరు వారు మాట్లాడుతూ గురజాడ అప్పారావు గారి లాంటి కవులు లేకుండా ఉన్నట్టయితే మనం ఇంకో శతాబ్ద కాలం వెనకబడి ఉండేవాళ్ళమని సమాజంలో సమానత్వం లేకుండా ఉండేదని, ఇప్పటికీ సాంఘిక దురాచారాలతో మ్రగ్గి ఉండేవారమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డా. గొర్రె నాగరాజు, ఈశ్వర చారి, ఎన్. గణేష్, రామకృష్ణారెడ్డి, ఎన్. శ్రీనివాసులు, అపర్ణాదేవి తదితర అధ్యాపక అధ్యాపకేతరులు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## రూరల్ సీఐను కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు



కుప్పం,సెప్టెంబర్ 21, మనం న్యూస్: కుప్పం రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఈశ్వర్ రెడ్డిని గురువారం కుప్పం ప్రెస్ క్లబ్ సభ్యులు కలసి సిఐను ఘనంగా సత్కరించారు. కుప్పం నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణకు జర్నలిస్టులు సహకరించాలని ఏవైనా లోటుపాట్లు ఉంటే ముందుగా తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా సిఐ ఈశ్వర్ రెడ్డి జర్నలిస్టులను కోరారు. కుప్పం ప్రాంతం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులు ఉండడంతో శాంతి భద్రతలకు సంబం ధించి ఏ చిన్న సమాచారం తెలిసిన ముందుగా తెలియజేస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రెస్ క్లబ్ సభ్యులు కలవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి అస్గర్, ఉపాధ్యక్షులు నాగరాజు, జాయింట్ సెక్రెటరీ హరి, కుమార్, లక్ష్మీపతి, ఆనంద్, కిరణ్, గోపి, కృష్ణంరాజు, క లీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుతో 'ఆమె'కు అందలం

• సంఘమిత్ర తులసీ



కురబలకోట, సెప్టెంబర్ 21, మనం న్యూస్: మహిళా రిజర్వేషన్ బిల్లుతో మహిళలకు ఇన్నాళ్లకు సరైన అవకాశాలు రానున్నాయని మండ లంలోని వెలుగు సంఘమిత్ర దిగువ బోయపల్లె సి.తులసి తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఇరవై ఏడేళ్లుగా మహిళా బిల్లు కోసం ఎదురు చూసిన నిరీక్షణకు ఇన్నాళ్లకు మోక్షం లభించిందన్నారు. మహిళలకు చట్ట సభలు ఇతర రంగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు కా నున్నాయన్నారు. ఇది మహిళా లోకానికే ఆనందమన్నారు. మహిళల ప్రాతినిధ్యం పెరగనుందన్నారు. లోక్ సభ ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. రాజ్య సభలో కూడా ఆమోదం పొంద నుందన్నారు. ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదం తర్వాత చట్ట రూపం దాల్చనుందన్నారు. కొత్త పార్లమెంటులో ఆమోదమైన ఈ బిల్లు చారిత్రాత్మక నిర్ణయమే కాకుండా మహిళా లోకానికి శుభ పరిణామమన్నారు. ఇది నారీ లోకానికి నవోదయం అన్నారు. మహి ళలకు వివిధ రంగాల్లో సరి కొత్త భవిష్యత్తు ఆవిష్కారం కాగలదన్నారు

## ఆకట్టుకుంటున్న అష్ట లక్ష్మీ దేవతలు

• సెల్ఫీలు తీసుకుని భక్తితో నమస్కరిస్తున్న మహిళలు



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 21, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన అష్ట లక్ష్మి దేవతలు భక్తులను ఆకర్షిస్తోంది. స్వామి వారి వాహన సేవలో పాల్గొన్న తర్వాత భక్తులు ఆలయం ముందు ఏర్పాటు చేసిన నెమలిపింఛ వినాయకుడు, యంత్ర వినాయకుడు, అష్ట లక్ష్మి దేవతలను తిలకించి భక్తి శ్రద్ధలతో పూజిస్తున్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సాగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నిండుకుంది. పలువురు భక్తులు అష్ట లక్ష్మి దేవతల ముందు నిలుచుని సెల్ఫీలు తీసుకుంటుండగా మరికొంత మంది భక్తితో నమస్కరిస్తున్నారు.

## బారికేడ్లు ఏర్పాటు చేయండి

కుప్పం, సెప్టెంబర్ 21 ,మనం న్యూస్ : కుప్పం పలమనేరు జాతీయ రహదారిలోని కుప్పం బైపాస్ రోడ్డు నుండి కమతమూరుకు వెళ్లే మలుపు వద్ద తరచు ప్రమాదాలు జరుగుతోందని ప్రమాదకరంగా ఉన్న మలుపు వద్ద బారీగేట్లను ఏర్పాటు చేయాలని అనేకమార్లు అధికారులు విజ్ఞప్తి చేసిన ఎవరూ పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని కమతమూరు క్రాస్ వద్ద బారీ గేట్లు ఏర్పాటు చేయాలంటూ స్థానికులు కోరుతున్నారు.

# చంద్రబాబు చేసిన తప్పేంటో నిరూపించగలరా?

- నిరుద్యోగులకు శిక్షణ ఇప్పించడమే నేరమా
- 420 సీఎంకు క్రిమినల్ ఆలోచనలు
- 2024లో వైసీపీని తరిమికొట్టడం ఖాయం



కుప్పం, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటి కి సంబంధించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టును ఖండిస్తూ చంద్రబాబు నాయుడు ను వెంటనే విడుదల చేయాలని బాబు కోసం మేము సైతం అంటూ కొన సాగుతున్న రిలే నిరాహారదీక్షలో తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసు విషయంలో, నారా చంద్రబాబునాయుడు గారిపై చేసిన ఆరోపణలను రుజువు చేయలేక, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెమటలు కక్కుతున్నారని విమర్శించారు. కేవలం రాజకీయ కక్ష తప్ప, అసలు కేసులో పసలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలేనని, స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎలాంటి అవినీతి జరగలేదని ప్రజలందరికీ అర్థమైపోయిందన్నారు. కొండను తవ్వి చివరికి ఎలుకను కూడా పట్టలేకపోయారని, ఇప్పుడు ఫైబర్ నెట్ విషయంలో బాబు గారిపై నింద మోపేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రం గురించి పట్టించుకోకుండా, ఎన్నికలు వస్తుండడంతో టీడీపీపై మరోసారి బురదజల్లేందుకు 420 బ్యాచ్ సిద్ధమైందన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పాటు, రాష్ట్ర ప్రజలందరూ బాబు గారికి అండగా నిలిచి కాపాడుకుంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో సీన్ ఎలా ఉండబోతుందో జగన్మోహన్ రెడ్డికి ఈపాటికే అర్థమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో జనం తరిమికొడతారని ముందే గ్రహించి, రాజకీయ కుట్రలతో చంద్రబాబు గారిని, లోకేష్ గారిని అక్రమంగా కేసుల్లో ఇరికించే ప్రయత్నాలు చేస్తున్నారూజనం పదేపదే మోసపోరని, ఈసారి ఎవరిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలో ఇప్పటికే నిర్ణయించుకున్నారని తెలిపారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యంలో విస్తృత అవకాశాలు కల్పించింది విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ముందుండేలా బీసీలను ప్రోత్సహించామని పేర్కొన్నారు. ఉపకార వేతనాలతో విద్యార్థులు, స్వయం ఉపాధి రుణాలు, ఆదరణ వంటి పథకాలతో కుల వృత్తుల వారికి కొండంత అండగా తెదేపా నిలిచిందన్నారు. అధికారం కేవలం కొన్ని వర్గాలకే పరిమితం అన్న భావన మార్చి సమాజంలో అట్టడుగువర్గాల వారికి కూడా రాజకీయంగా అవకాశాలు కల్పించి వారి ఉన్నతికి బాటలు వేసిన పార్టీ తెదేపానేనని అభిప్రాయపడ్డారు. బీసీ నా వైకాపా అధికారంలోకి వచ్చాక బీసీలు అన్ని విధాలా అన్యాయానికి గురయ్యారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యల కారణంగా ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సబ్ ప్లాన్ నిధుల నుంచి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వరకు ప్రతి అంశంలో నిరాదరణకు గురవుతున్నారన్నారు. ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించగా, చంద్రబాబు వాటిని 34 శాతానికి పెంచారన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక అందులో 10 శాతం కోత విధించిందన్నారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని సీఎం జగన్ గొప్పలు చెప్పుకొంటున్నా... వాటికి పైసా నిధులు ఇవ్వలేదన్నారు. సలహాదారు పదవుల్లో ఎందరు బీసీలను నియమించారో చెప్పాలని డిమాండ్ చేశారు. మొదటి నుంచి బీసీల అభ్యున్నతి కోసం తెదేపా పనిచేసిందన్నారు. తెదేపా హయాంలో బీసీ కార్పొరేషన్ల ద్వారా 3.75 లక్షల మందికి, ఫెడరేషన్ల ద్వారా 70 వేల మందికి రాయితీతో కూడిన రుణాలు ఇచ్చామన్నారు. తెదేపాతోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమన్నారు. చంద్రబాబు అరెస్టుతో వైకాపాకు రోజులు దగ్గరపడ్డాయన్నారు. తెలుగుదేశం పార్టీకి, అధినేత చంద్రబాబు నాయుడికి ఎప్పటికీ రుణపడి ఉంటామని, ఏ పరిస్థితుల్లో ఉన్నా సంఘీభావంగా పోరాటాల్లో భాగం అవుతామని అన్నారు. ఆంధ్రాలో రాక్షస పాలన అంతమొంది రాముడు పాలన రావాలి అంటే ప్రతి ఒక్క యువత నడుం బిగించి రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డికి గట్టి బుద్ధి చెప్పి తిరిగి మరల నారా చంద్రబాబు నాయుడు గారిని సీఎం చేయాలని యువతకు సూచించడం జరిగినది అలాగే అక్రమ కేసులు పెట్టి చంద్రబాబు నాయుడు గారిని చాలా ఇబ్బందులు పెట్టారని జగన్మోహన్ రెడ్డి కక్షపూరిత రాజకీయానికి తెర లేపారని గాయపడ్డ సింహం తిరిగి జూలో వదిలిస్తే ఎలా ఉంటుందో రాబోయే రోజుల్లో జగన్ గారికి చూపిస్తామని అలాగే రాజమండ్రి జైల్లో నారా చంద్రబాబునాయుడు గారిని ఏ గదిలో అయితే ఉంచారో ఆ గది తిరిగి నీకోసం రెడీ చేసి ఉంచుతామని తెలియజేశారు బాబు ఆలోచించిన మా యువ నాయకుడు నుంచి మాత్రం మీరు తప్పించుకోలేరని తెలియజేశారు



## మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరం



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా గురువారం రాష్ట్ర బీజేపీ కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.సుమారు 200ల మంది రక్త దానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బెస్త చంద్రప్ప, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, రాష్ట్ర మాజీ కార్యదర్శి శ్రీమతి కంద్రిగ ఉమ, డాక్టర్ శ్రీహరి, డాక్టర్ నరేష్, డాక్టర్ జి. మధు, కంటా సుబ్రమణ్యం, నర్సులు మునెమ్మ, భాగ్యలక్ష్మి, బాలాజీ, రమాదేవి, రాష్ట్ర మహిళామోర్చా సభ్యురాలు శ్రీమతి శైలజ, రాష్ట్ర భవననిర్మాణ కో కన్వీనర్ సొట్ట సుకుమార్, రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యులు కుప్ప ప్రసాద్, జిల్లా ఓబీసీమోర్చా అధ్యక్షులు బి. డి. బాలాజీ, సీనియర్ నేతలు భాక్రపేట సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొండేటి గోపాల్, జి. వి. అమర్ నాథ్, మాజీ కౌన్సిలర్ మన్నసముద్రం చెంగల్రాయ రెడ్డి, సీరిపురం సుధాకర్, ఇమ్మిడిశెట్టి మోహన్, కలపాటి మోహన్, శ్రీకాళహస్తి రూరల్ అధ్యక్షులు కునాటి నాగరాజు, తొట్టంబేడు మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, ప్రధానకార్యదర్శిలు కోనేటి అయ్యప్ప, మద్దు వాసుయాదవ్, పుణ్యం ఢిల్లి కుమార్, మోదుగుల నాగరాజు, సి. సుబ్రమణ్యం, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, గునకల వెంకటసుబ్బయ్య, జిల్లా సభ్యురాలు శ్రీమతి ఉమా సింగ్, సుశీలమ్మ, మల్లికమ్మ, హేమ, ఓబీసీమోర్చా నేతలు మెండు బాలగురవయ్య యాదవ్, కన్నా వెంకటేశ్వర్లు, వెంకటేష్ అచ్చారి, పెద్దపాలెం రవిఅచ్చారి, బొక్కసం యుగంధర్, బొక్కసం కిరణ్ మణి, ధర్మయ్య యాదవ్, కోట వెంకటేష్, కె. రాజనాల, బాల గురునాధం, పూజారి కార్తిక్, జి. శివ, ఎన్. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త ఆధ్వర్యంలో అన్నదానం



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 21, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని శ్రీ ప్రసన్నాంజనేయ ఆలయ ధర్మకర్త దొడ్ల కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో గురువారం వినాయక చవితి వారోత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడ ఛైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త దొడ్ల కరుణాకరరెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి వారోత్సవాల్లో భాగంగా ఏటా తుమ్మలగుంటలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గురువారం సుమారు 600మందికి అన్నదానం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధనుంజయ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, లోకేష్ నాయుడు,తేజ, నితీష్,హరి,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తు కోసం పని చేస్తుంటే అక్రమ అరెస్టులా

- టీఎన్ఎస్ఎఫ్

తిరుపతి, సెప్టెంబర్ 21, మనం న్యూస్: టీఎన్ఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్యు, జీఎన్ఎస్ జనసేన, బీసీ జేఏసీలు సంయుక్తంగా గురువారం ఎస్వీ యూనివర్సిటీలో అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టును ఖండిస్తూ ఎస్వీయూ యూనివర్సిటీ మెయిన్ గేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలుపుతున్న అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఎచీఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్, చిన్న, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్కే నాయుడు, శివ శంకర్ నాయక్, ఆది, బాటసారి, విజయ్,టీఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో నారా చంద్రబాబు గారి హయాంలో42 స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు పెట్టి ఎంతోమందికి విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్లు ట్రైనింగ్ తీసుకొని ఈరోజు ఎంతో మంది ఉద్యోగాల్లో అవకాశం పొందారు. చంద్రబాబు నాయుడు గారి హయాంలో యువత విద్యార్థులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక వాలంటీర్లు ఉద్యోగం ఇచ్చి ఉద్యోగాలు అని చెప్పుకుంటున్నారు. రాష్ట్రంలో నెలకొన్నటువంటి పరిస్థితులు ఆనాగరికమైనటువంటి అరాచక విధానాలకు నిదర్శనంగా నిలుస్తున్నాయి, రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడిని క్యాటగిరి సెక్యూరిటీ ఉన్న ఆంధ్ర ప్రజలు ఆరాధ్య దైవంగా చూసుకునే నారా చంద్రబాబునాయుడు గారిని కుట్రలు కుతంత్రాలతో అరెస్టు చేయడం, అరెస్టు వారెంట్లో పేరుని ప్రస్తావించకుండా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం రాష్ట్రంలో రాజ్యాంగ విరుద్ధమైన విధానాలతో పాలన సాగిస్తున్నారు, ఈ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి తెలుగుదేశం అభిమానులను సానుభూతిపరులను ఎక్కడ ప్రశ్నిస్తారో అని ఎక్కడికక్కడ గృహ నిర్బంధం చేసి రాజ్యాంగ విరుద్ధమైనటువంటి పనులతో అరాచక విధానాలకు హత్యలకు కుట్ర చేస్తా ఉన్నారు, ఇందులో భాగంగానే విద్యార్థి నాయకులను రాత్రికి రాత్రే నిద్రాహారాలు మాన్పించి ఎక్కడికి తీసుకెళ్తున్నారు. జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మలు కాలుస్తే 307 లో పెట్టి మరి అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసం రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నటువంటి ఉన్నతాధికారులే దీనికి కొమ్ము కాయడం విడ్డూరం ప్రజల తరపున తన గొంతు వినిపిస్తూ ప్రజల కష్టాలను ప్రశ్నిస్తున్నటువంటి వ్యక్తులను హతమార్చడం ఈ ప్రభుత్వం యొక్క కుట్రగా ఉంది, ఇదే విధానం కొనసాగితే రాష్ట్ర స్థాయి ఉద్యమానికి ప్రజలు పురుడు పోస్తారని, అఖిలపక్ష విద్యార్థి నాయకులు కూడా ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలోబిసన్న, గణేష్, హరీష్, సోమేశ్, భీమేష్, చందు, విజయ్ తదితరులు పాల్గొన్నారు



# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



కుప్పం, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న నూతన పథకం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఛైర్మన్ డా. సుధీర్ సమక్షంలో మున్సిపాలిటీ వార్డ్ వాలంటీర్లు మరియు ఏఎన్ఎం నర్సులతో అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశం జగనన్న సురక్ష ప్రతి వార్డు వాలంటరీ వారికి సంబంధించిన 50 కుటుంబ సభ్యులతో ఏఎన్ఎం నర్సులతో కలిసి ప్రతి కుటుంబంలో ఉన్న సభ్యులందరినీ ఆరోగ్యరిత ఏదైనా సమస్యలు ఉందా లేదా అని పరీక్షిస్తారు అనగా సభ్యులకు ఏదైనా సమస్య అనగా జనరల్ బాడీ పరీక్షలు, బిపి, షుగర్, జ్వరము మరియు ఇతర ఇతర ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే పరీక్ష చేసి నిర్ధారణ అయితే వారి కుటుంబానికి డాక్టర్లు సందర్శించి వారికి చికిత్స అందించడం జరుగుతుంది, రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈ జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది, కుప్పం మున్సిపాలిటీలో జిల్లా ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్మన్ డా. సుధీర్ సమక్షంలో జరిగే ఈ కార్యక్రమం ప్రతి గడపకు ఆరోగ్యపరంగా ఎంతో మేలు జరుగుతుందని భావిస్తున్నాము, కావున మున్సిపాలిటీలోని వాలంటీర్లు అందరు మరియు ఏఎన్ఎం నర్సులు ఇద్దరు మమేకమై ప్రతి గడపను తొక్కి ప్రతి కుటుంబానికి పోయి ప్రతి ఒక్కరికి ఆరోగ్య సమస్యలు గురించి తెలుసుకొని వారికి జగనన్న ఆరోగ్య సురక్ష కింద ఉచిత చికిత్స అందించాలని ప్రతి ఒక్కరిని కోరుచున్నాము. కార్యక్రమంలో కుప్పం జగనన్న ఆరోగ్య సురక్ష పథక పరిశీలకులు డా.దిప్ కుమార్ గారు మరియు సచివాలయ అడ్మిన్ కృష్ణ గారు పాల్గొన్నారు, ఈరోజు ఈ అవగాహన సదస్సుకు సంబంధించి వాలంటీర్లతో ఏఎన్ఎం నర్సులతో టెలి కాన్ఫరెన్స్ లో చజిల్లా డిఎంహెచ్వో మరియు మున్సిపల్ కమిషనర్ మాట్లాడి జగనన్న సురక్ష ఆరోగ్య సురక్ష ఏ విధంగా నిర్వహించాలి అని టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడడం జరిగింది.

# మదనపల్లి సదరం శిబిరంలో దారుణం

- దివ్యాంగులపై అధికారుల నిర్దయ
- ఆధార్ కార్డు కుల ధ్రువీకరణ పత్రాలు శిబిరం వద్దే పారేసిన సిబ్బంది..
- తమ పత్రాలు ఎక్కడ ఉన్నాయని వెతుక్కోవడానికి తంటాలు పడిన దివ్యాంగులు



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 21, మనం న్యూస్ : అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం మెగా సదరం క్యాంపు జరిగింది. దివ్యాంగులు వివిధ ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసల కోర్చి అధికారుల వద్ద వికలత్వ ధృవ పత్రాలను తీసుకోవడానికి నానా తంటాలు పడుతూ శిబిరానికి వచ్చారు. అవసరమైన అన్ని పత్రాలు సమర్పించారు. పత్రాలు ఇచ్చినన కాసేపటికే అక్కడి సిబ్బంది క్యాంపు వద్దనే ఆ పత్రాలు పారేయడంతో నడవలేని దివ్యాంగులు వాటిని వెతుక్కోవడం పలువురి హృదయాలను తీవ్రంగా కలిసివేసింది. దివ్యాంగులపై నిర్ధయ చూపడం తగదంటూ దివ్యాంగులకు సహాయకులుగా వచ్చిన అటెండర్లు పలువురు అధికారులు, సిబ్బంది తీరుపై దుమ్మెత్తి పోసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధారాలు పారేస్తే ఇక వికలత్వ ధ్రువీకరణ పత్రాలు ఎలా ఇస్తారోనని అర్హులైన దివ్యాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధృవీకరణ పత్రాలు అందేవరకు వేచి చూడాల్సి ఉంది.

## స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ గేమ్ నియోజకవర్గస్థాయి యోగ పోటీలు



కుప్పం, సెప్టెంబర్ 21, మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ సంబంధించి సంఘం నందు ఎన్టీఆర్ స్టేడియం నందు నిర్వహించారు కుప్పం మండలం గుడిపల్లి మండలం శాంతిపురం మండలం రామకుప్పం మండలం నాలుగు మండలాల నుంచి వచ్చిన విద్యార్థుల చేత యోగ కాంపిటేషన్లో విజేత పొంది విద్యార్థులు జిల్లా స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు ప్రభుత్వ ఆయుర్వేదిక్ యోగానిర్వకులు గణేష్ తెలియజేశారు.

## శివుని సేవలో తమిళనాడు మాజీ సీఎం పన్నీర్ సెల్వం



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 21, మనం న్యూస్: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పన్నీరు సెల్వం గురువారం శ్రీకాళహస్తీశ్వరుని సేవలో పాల్గొన్నారు. అయన కు దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు బుల్లెట్ జయశ్యాం రాయల్, ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా అయన ఆలయం లో ప్రత్యేక రాహు కేతు పూజలను నిర్వహించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దక్షిణా మూర్తి ఆలయం వద్ద వేద పండితులు ఆశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ అధికారులు జ్ఞాపికను బహుకరించారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

- ఒకరి పరిస్థితి విషమం



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 21, మనం న్యూస్: టాటా ఏస్ వాహనం ఢీకొని దంపతులు తీవ్రంగా గాయపడ్డ సంఘటన బి.కొత్తకోట మండలంలో గురువారం జరిగింది. ఇందుకు సంబంధించి బి కొత్తకోట పోలీసుల కథనం మేరకు.. మండలంలోని తోకలవారిపల్లెకు చెందిన బి.శంకర(35) కళావతి(25) దంపతులు తంబళ్లపల్లి మండలంలోని దండువారిపల్లికి వినాయక చవితి పండుగకు వెళ్లారు. అనంతరం తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యంలోని కాండ్లమడుగు క్రాస్ వద్ద ఎదురుగా వచ్చిన టాటా ఏస్ వాహనం వీరి బైకును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా స్థానికులు 108 సాయంతో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు శంకర పరిస్థితి విషమంగా ఉండడం తో తిరుపతి కి రెఫర్ చేశారు. బి.కొత్తకోట పోలీసులు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఫైనాన్సర్లు బండి లాక్కెళ్ళారని ఆత్మహత్య



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 21, మనం న్యూస్ : ఫైనాన్సర్లు బైక్‌ను లాక్కెళ్లడంతో తీవ్ర మనస్థాపం చెందిన ఓ యువకుడు ఉరి వేసుకొని బలవన్మరణం చెందిన విషాదకర ఘటన మదనపల్లిలో గురువారం వెలుగు చూసింది. మదనపల్లి రెండవ పట్టణ ఎస్ఐ హేమాద్రి, మృతుని కుటుంబ సభ్యుల కథనం మేరకు... అనంతపురం జిల్లా, కదిరి మండలం బోడెమాండ్లపల్లికి చెందిన నాయి బ్రాహ్మణుడు గంగాధర్ (27) మౌనికను పెళ్లి చేసుకుని మదనపల్లి లోని అమ్మ చెరువుమిట్ట వద్ద స్థిరపడ్డాడు సొంతంగా బార్బర్ షాప్ నడుపుకుంటూ భార్య పిల్లలను పోషించుకుని జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో స్థానికంగా ఉన్న ఓ ఫైనాన్స్ కంపెనీ ద్వారా బైకు ను కొనుగోలు చేశాడు. సక్రమంగా ఈఎంఐకు కట్టలేదని బైకును ఫైనాన్సర్లు లాక్కెళ్ళిపోవడంతో తీవ్ర మనస్తాపం చెందాడు. తన చావుకు ఫైనాన్సర్లే కారణం అంటూ భార్య మౌనికతో చెప్పి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భర్తను ఉరి నుంచి తప్పించడానికి ఆమె కేకలు పెట్టినా ఫలితం లేకపోయింది. స్థానికులు వచ్చి ఉరి నుంచి తప్పించే లోపే గంగాధర్ కన్నుమూశాడు. భర్త మరణ వార్త తెలియగానే మౌనిక కన్నీరు మున్నీరుగా విలపించి ఇక నాకు దిక్కెవరంటూ గుండెలు బాదుకోవడం చూపరుల హృదయాలను తీవ్రంగా కలిచి వేసింది. సమాచారం అందుకున్న రెండవ పట్టణ ఎస్సు హేమాద్రి ఘటన స్థలం వద్దకు చేరుకుని పంచనామా నిర్వహించి మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని మదనపల్లి జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ తెలిపారు.

# కల్పవృక్ష, సర్వ భూపాల వాహనాలపై కల్యాణ వెంకన్న చిద్విలాసం..!



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 21, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన శుక్రవారం ఉదయం స్వామి వారు శ్రీ రాజమన్నార్ అలంకారంలో కల్పవృక్ష వాహనంపై దర్శమిచ్చారు. మంగళ వాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ గ్రామ వీధుల్లో కోలాహలంగా వాహన సేవ జరిగింది. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామికి వేడుకగా స్నపన తిరుమంజన సేవ నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్ళతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఈవో సుబ్రమణ్యం రెడ్డి, ఎంపీపీ మోహిత్ రెడ్డి, కంకణబట్టార్ గిరిధర్ భట్టాచార్యులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

### సర్వభూపాల వాహనంపై...

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో నాలుగవ రోజైన గురువారం రాత్రి శ్రీమలయప్పస్వామి వారు ఉభయ దేవేరులతో కలిసి సర్వభూపాల వాహనంపై దర్శనమిచ్చారు. సర్వ భూపాల అంటే రాజులకు రాజు అని అర్థం. ప్రపంచాన్ని పాలించే రారాజు తానేనని భక్త లోకానికి చాటి చెపుతూ స్వామివారు ఈ వాహనాన్ని అధిష్టించారు.

### శ్రీవారికి సారె సమర్పణ

బ్రహ్మోత్సవాలలో భాగంగా గాంధీపురం, అవిలాల, లింగేశ్వర నగర్, సాయినగర్, చిన్నగొట్టిగల్లు, చట్టేవారి పాలెం, భాకరాపేట గ్రామ పంచాయతీల నుంచి ప్రజలు పాదయాత్రగా తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు తరలి వచ్చారు.

# రాములవారి గుడికి సర్పంచ్ రామచంద్రారెడ్డి రూ.5 వేలు విరాళం



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 21, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం బ్రాహ్మణపట్టుపంచాయతీ పాతూరులో జరుగుతున్న రాములవారి గుడి కుంబాభిషేకంలో గురువారం తిరుచానూరు గ్రామ సర్పంచ్ కె రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.గుడికి విరాళంగా 50000/- రూపాయల నగదు ను గ్రామస్తులకి తిరుచానూరు సర్పంచ్ కె. రామచంద్రా రెడ్డి అందజేశారు.ముందుగా తిరుచానూరు సర్పంచ్ రామచంద్రా రెడ్డికి పాతూరు గ్రామ ప్రజలు,అభిమానులు,వైసిపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపట్టు ఎంపిటిసి బి. యోగనందరెడ్డి,ముండ్లపూడి సర్పంచ్ సన్యాసి సురేష్ రెడ్డి,స్థానిక వైసిపీ నాయకులు పాల్గొన్నారు.


# సర్వభూపాల వాహనంపై వేణుగోపాలకృష్ణుడి అలంకారంలో శ్రీ మలయప్ప



తిరుమల, సెప్టెంబర్ 21, మనం న్యూస్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన గురువారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి సర్వభూపాల వాహనంపై వేణుగోపాలకృష్ణుడి అలంకారంలో దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల గోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది.

### సర్వభూపాల వాహనం - యశోప్రాప్తి

సర్వభూపాల అంటే అందరు రాజులు అని అర్థం. వీరిలో దిక్పాలకులు కూడా చేరతారు. తూర్పుదిక్కుకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణానికి యముడు, నైరుతికి నిర్వతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరానికి కుబేరుడు, ఈశాన్యానికి పరమేశ్వరుడు అష్టదిక్పాలకులుగా విరాజిల్లుతున్నారు. వీరందరూ స్వామివారిని తమ భుజస్కంధాలపై, హృదయంలో ఉంచుకుని సేవిస్తారు. తద్వారా వారి పాలనలో ప్రజలు ధన్యులవుతారు అనే సందేశాన్ని ఈ వాహనసేవ నుంచి గ్రహించవచ్చు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్స్వామి, తిరుమల చిన్నజీయర్స్వామి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవోఎవి.ధర్మారెడ్డి, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ డికె.బాలాజి, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, ఎస్పీ పరమేశ్వరరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# చంద్రగిరిలో దద్దరిల్లిన మహిళల నిరసనల ర్యాలీ

- బాబుతో మేము సైతం అంటూ తరలివచ్చిన వేలాది మంది మహిళలు
- త్రిముఖ వ్యూహంతో ర్యాలీ విజయవంతం
- మహిళలతో పులివర్తి సుధా రెడ్డి, నాయకులతో నాని,యువతతో వినీల్
- మహిళలను మహిళలే కించపరిచే విధంగా మాట్లాడడం స్వస్తి పలకాలి
- సుధా రెడ్డి
- చంద్రబాబు తెలుగు జాతి భవిష్యత్తు నిర్మాత
- నాని
- మహిళల ఆర్థిక స్వాలంభన కర్త
- సుధా రెడ్డి
- 2020 విజన్ తో తెలుగు బిడ్డలకు ఖండాంతరాలలో ఉపాధి కల్పన
- వినీల్





చంద్రగిరి, సెప్టెంబర్ 21, మనం న్యూస్: చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పిలుపుతో నియోజకవర్గం కదలి వచ్చింది. చంద్రగిరిలో వేలాదిమంది మహిళలు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బాబుతో నేను సైతం అంటూ నిర్వహించిన ర్యాలీ దద్దరిల్లింది. తెలుగుదేశం పార్టీ త్రిముఖ వ్యూహంతో ఈ ర్యాలీ నిర్వహించారు. మహిళలతో పులివర్తి సుధా రెడ్డి, నాయకులతో నాని, యువతతో వినీల్ కలగలిసి ర్యాలీని విజయవంతం చేయటం రాజకీయ విశ్లేషకులలో చర్చనీయాంశమైంది. ఇదే విధంగా త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగితే చంద్రగిరి నియోజకవర్గం పులివర్తి నానిదే అంటున్న రాజకీయ నిపుణులు. ఇదే విషయం సోషల్ మీడియాలో ఒక రేంజ్ లో చక్కర్లు కొడుతూంది. చంద్రగిరి మండలం, తొండవాడ వివేకనందా కూడలిలోని మురళీకృష్ణ ఆలయంవద్ద గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పులివర్తి సుధారెడ్డి దంపతులు పూజలు చేసి వివేకానంద విగ్రహా నికి పూలమాలవేసి ర్యాలీని ప్రారంభిం చారు. తొండవాడ నుంచి మహిళల పాదయాత్ర ప్రారంభించడంలో ఓ ప్రత్యేకత ఉందని ఇటీవల యువ నాయకుడు లోకేష్ బాబు ఈ గ్రామంలోనే యువ గళం పాదయాత్ర బహిరంగ సభ నిర్వహించి విజయవంతం చేశారని ఆస్ఫూర్తితోనే ఇక్కడ నుంచి ప్రారంభిం చినట్లు చెప్పారు. నాలుగు కిలోమీటర్ల పైగా తెలుగు మహిళలతో కలిసి పులివర్తి సుధా రెడ్డి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మహిళల ర్యాలీకి పులి వర్తి నానితో కలిసి నాయకులు తమ సంఘీభావం తెలియజేశారు. అదే విధంగా యువ నాయకుడు పులివర్తి నాని తనయుడు వినీల్ యు వతతో కలిసి మహిళా మణుల ర్యాలీకి తమ మద్దతు తెలియజేశారు. గతంలో ఎప్పుడూలేనీ విధంగా మహిళలు చంద్రబాబుకు తాము సైతం అండగా ఉంటామని భారీ ర్యాలీ నిర్వహించడం రాజకీయ విశ్లేషకులలో ఓ పెద్ద చర్చకు దారి తీస్తూవుంది. మహిళలు ఎండసైతం లెక్కచేయకుం డా, కనీసం మంచినీళ్ల కూడా ముట్టకుండా 4 కిలోమీటర్ల పైగా జగన్‌కు వ్య తిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించటం ఒక రకంగా చెప్పాలంటే వైసిపికి గుండె దిగజారిపోయింది అనటంలో అతిశయోక్తి లేదు. చంద్రబాబు తెలుగుజాతి భవిష్యత్తు నిర్మాత: పులివర్తి నాని మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుజాతి భవిష్యత్తు నిర్మాత అని పులివర్తి నాని అన్నారు. రాష్ట్రంలోని ప్రజల అభివృద్ధికి నిరంతరం శ్రమించిన మహా నాయకుడుగా చంద్రబాబు నిలిచిపోయారని చెప్పారు. శాడిజంతో ఎలాంటి ఆధారాలు లేకపోయినా అధికారాన్ని అడ్డంపెట్టుకుని మచ్చలేని చంద్రన్నను అరెస్టు చేయించడం క్షమించరాని చర్య అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలోనే కాక పలు రాష్ట్రాలలో, దేశ విదేశాలలో చంద్రబాబు నాయుడుకి తాము సైతం అండగా అంటూ నిరసన ప్రదర్శనలు చేయటం సైకో జగన్ కంటికి కనబడటం లేదా అంటూ ప్రశ్నిం చారు. ఈ కుట్రకు జగన్ అండ్ కో వైసిపి 2024 ఎన్నికలలో తగిన మూ ల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. మహిళల ఆర్థిక స్వాలంభన శిల్పి చంద్రన్న: సుధా రెడ్డిమహిళలు వంటింటికే పరిమితం కాకూడదని, పురు షులతో సమానంగా సంపాదనాపరులు కావాలని వారిలో ఆర్థిక స్వాలం బన పెంపొందించటానికి చంద్రబాబు నాయుడు ఆధునిక శిల్పిగా పనిచేశారని పులివర్తి సుధా రెడ్డి అన్నారు. అంతేకాక సామాన్య మహిళలలో ఆర్థిక స్వావలంబన పెంచటానికి డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి ప్ర పంచ దేశాల దృష్టి ఆంధ్ర రాష్ట్రం వైపు మళ్లిం చిన ఘనత చంద్రబాబుదే అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును అన్ని వర్గాల, అన్ని పార్టీల వా రు ముక్తకంఠంతో ఖండిస్తూ ఉన్నారని అయినా జగన్‌లో చలనం రాక పోవడం బాధాకరమన్నారు. ఇకపోతే మహిళలను మహిళలే కించపరిచే విధంగా మాట్లాడడం స్వస్తి పలకాలి... ఇలా మహిళలే మహిళలను మా ట్లాడకూడని రీతిలో మాట్లాడటం వలన మహిళలు ఉన్నత స్థానాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.2020 విజన్ తో చంద్రబాబు తెలుగు బిడ్డలకు ఖండ ఖండాంతరాలలో ఉపాధి కల్పించారు: వినీల్మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు 20 20 విజనరీతో తెలుగు బిడ్డ లకు ఖండ ఖండాంతరాలలో ఉపాధి కల్పించారని పులివర్తి వినీల్ అన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టిన ఎంతోమంది బిడ్డలకు రాష్ట్రంలోని సాంకేతిక విద్యను అందుబాటులోకి తెచ్చి, నైపుణ్యతలో శిక్షణ ఇచ్చి, లక్ష లాది రూపాయల వేతనం పొందే విధంగా చేశారని గుర్తు చేశారు. యు వత భవితకు భరోసా కల్పించిన చంద్రన్నను జైలుకు పంపటానికి చేసిన కుట్ర బాధాకరమన్నారు. స్వచ్ఛందంగా ర్యాలీకి తరలివచ్చిన మహిళలకు, మహిళలు నిర్వహిస్తున్న ర్యాలీకి సంఘీభావం తెలిపేందుకు భారీగా తరలివచ్చిన నాయకులను, వినీల్ వెంట నడిచిన యువతను అభి నందించి కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళా ర్యాలీని విజయవంతం చేయటానికి స్వచ్ఛందంగా ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఆరు మండలాల మహిళా అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ అందరిలో స్ఫూర్తి నింపిందన్నారు.

# ప్రకృతి వ్యవసాయ సాగుతూనే భూ ఆరోగ్యంతో పాటు మన ఆరోగ్యం



రామచంద్రపురం, సెప్టెంబర్ 21, మనం న్యూస్: మండలం ప్రకృతి వ్యవసాయ సాగుతూనే భూమి ఆరోగ్యం గా ఉంటుందని ఆ పదవుల పండించిన పంటలను మనం ఆహారంగా తీసుకోవడం ద్వారా మనం కూడా ఆరోగ్యంగా ఉండగలమని డిఆర్డిఏ పిడి జ్యోతి అన్నారు గురువారం మండల వెలుగు సమావేశ మందిరంలో ఆర్ వై ఎస్ ఎస్ మరియు సర్ఫ్ సిబ్బందికి ఒకరోజు ప్రాథమిక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సాగకు రైతులను ప్రోత్సహించడానికి ఆర్ వై ఎస్ ఎస్ సిబ్బంది సెల్ఫ్ సిబ్బంది కూడా కలిసికట్టుగా పని చేయాలని చెప్పారు ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకతను ఆమె వివరించారు ప్రకృతి వ్యవసాయ శాఖ డిపిఎం వాసు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతు సాధికారత సంస్థ మరియు సర్ఫ్ సంస్థలను మన ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటుచేసి ప్రకృతి వ్యవసాయ శాఖకు శ్రీకారం చుట్టిందన్నారు ప్రకృతి వ్యవసాయ శాఖలో రామచంద్రపురం మండలాన్ని జిల్లాలో ఆదర్శ మండలంగా గుర్తించిందన్నారు గతంలో మండలంలో కొన్ని పంచాయతీలలోని రైతు సాధికార సంస్థ సిబ్బంది ద్వారా రైతులను ప్రోత్సహిస్తూ ప్రకృతి వ్యవసాయ సాగు చేస్తున్నామని చెప్పారు ప్రస్తుతం మండలంలోని అన్ని పంచాయతీలలో ప్రకృతి వ్యవసాయ సాగు చేయడానికి సర్ఫ్ ద్వారా సిబ్బందిని నియమించుకొని రైతు సాధికార సంస్థ సిబ్బందితో సర్ఫ్ సిబ్బంది సంయుక్తంగా పనిచేయడానికి శ్రీకారం చుట్టిందన్నారు వచ్చే మూడేళ్లలో నూతన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను తీసుకొని రైతులను ప్రోత్సహిస్తూ సుమారు 100 కోట్ల ఆహార ఉత్పత్తులను మార్కెటింగ్ చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు అనంతరం పలువురు సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం అదనపు డిపిఎం పట్టాభిరెడ్డి సీనియర్ కన్సల్టెంట్ సురేంద్రరెడ్డి ఏసి దినేష్ కుమార్ ఏపీఎం రాధమ్మ ఎన్ఎఫ్ఏ విమల ఎంప్టీ రాగమ్మ సీసీలు ఐసిఆర్ లు సంఘమిత్రలు తదితరులు పాల్గొన్నారు

# సభ సాంప్రదాయాలను మంటగలిపిన స్పీకర్..!

- ప్రేక్షక పాత్ర పోషించిన సీఎం జగన్..!!
- ఎమ్మెల్యే బాలకృష్ణ పై నోరుపారేసుకున్న మంత్రి అంబటి...!!!
- అసెంబ్లీలో వైసిపి వ్యవహరించిన తీరును తప్పు పట్టిన టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహా యాదవ్



తిరుపతి, సెప్టెంబర్ 21, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పాటించే సభ సాంప్రదాయాలను స్పీకర్ తమ్మినేని సీతారాం మంటగలపారని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహా యాదవ్ ఆరోపించారు. సభకు నాయకత్వం వహించే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రేక్షక పాత్ర పోషించేరే గాని సభను సజావుగా నిర్వహించలేక పోయారని ఆయన విమర్శించారు. ఇకపోతే మంత్రిగా హుందాగా వ్యవహరించాల్సిన అంబటి రాంబాబు...,ఎమ్మెల్యే బాలకృష్ణపై నోరు పారేసుకోవడమేమిటని..?నిలదీశారు. గురువారం తిరుపతి తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నరసింహా యాదవ్ మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సభను సజా వుగా నడిపించాల్సిన స్పీకర్, సీఎం జగన్ బాధ్యత రాహిత్యంగా వ్యవహ రించడం అమానుషమన్నారు. ఎంత మాత్రం ప్రతిపక్షం నోరు నొక్కి ప్ర యత్నం చేస్తున్నారే గాని, ప్రజా ప్రయోజనాలపై చర్చించకపోవడం శోచ నీయమన్నారు. అసెంబ్లీలో సభ్యుల పదజాలం హద్దులు మీరుతున్నా. ముఖ్యమంత్రి చిరు మందహాసంతో చూసి చూడనట్లు ఉండడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. దీన్ని బట్టి చూస్తే అసెంబ్లీలో రాద్ధాంతా నికి సీఎం కారణభూతమని ప్రజలు భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తమ అధినేత చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టుకు సంబంధించి చ ర్చించాలంటూ టిడిపి ఎమ్మెల్యేలు వాయిదా తీర్మానాన్ని స్పీకర్ కు సమ ర్పించినా. ఆయన ఖాతర చేయకపోవడం అ ప్రజాస్వామికమన్నారు. అస లు వైకాపా ప్రజాప్రతినిధులకి ప్రజాస్వామ్యంపై గౌరవం ఉందా అని ప్ర శ్నించారు. ఇప్పటికే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించి అభాసు పాలైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,..గురువారం అసెంబ్లీని నడిపిన తీరుతో ఆయన నైజం ఏంటో బట్టబైలైందన్నారు. తాము చేసిన తప్పును ఎలా కప్పిపుచ్చుకోవాలో తెలియక, ఢిల్లీకి వెళ్లి ప్రెస్ మీట్‌లు పెట్టి, చెప్పిన అబద్ధాన్ని పదేపదే చెప్పించడంలోని ఆంతర్యమేమిటో ఏపీ ప్రజలకు తెలుసునన్నారు. ఇకనైనా చంద్రబాబును విడుదల చేయించి, చేసిన తప్పును సరిదిద్దుకోవాలని నరసింహా యాదవ్ సూచించారు.

# నూతనంగా ఎస్‌వీఆర్ షాపింగ్ మాల్

- ప్రారంభించిన మేయర్ డాక్టర్ శిరీష







తిరుపతి, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : తిరుపతి నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ వి ఆర్ షాపింగ్ మాల్ ను తిరుపతి కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష ప్రారంభించారు. స్థానిక తీర్థకట్ట వీధిలో గురువారం జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.. మగువలను ఆకర్షించే సరి కొత్త డిజైన్లతో, అన్ని రకాల శారీలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి అన్నారు. పెద్దలకి పిల్లలకి ఆకర్షణీయమైన సరికొత్తవి, అందరం మెచ్చే వస్త్రాలు లభిస్తాయన్నారు. నగర వాసులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. షాపింగ్ మాల్ యజమానులు కేథారు, బద్రీనాథ్ మాట్లాడుతూ సందర్భంగా ప్రత్యేక తగ్గింపు ధరలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆరు శారీలు రూ. 550కే, కంచి పట్టు చీరలు కంచి ధరలకే, రూ.499 లెనిన్ కాటన్ శారీ రూ. 219కే, 656 రూపాయల క్యాట్ లక్ శారీ, 950 రూపాయల వెంకటగిరి శారీ రూ. 499, 1356 రూపాయల బంగ్లాదేశ్ కాటన్ శారీ రూ.599 కే, 2396 రూపాయల కుప్పడం పట్టు శారీ రూ.899, 3299 పోచంపల్లి ఇక్కత్ శారి రూ. 1299, 4899 రూపాయల ఉప్పాడ పట్టు శారీ రూ.1899, 6895 రూపాయల స్పెషల్ పట్టు శారీ రూ.1399కే అందుబాటులో ఉంచామన్నారు వీటితోపాటు గాగ్రాస్ లెహంగాస్ చుడిదార్స్ ఆఫ్ సారీస్ టాప్ లెగ్గిన్స్ పటేల్ డ్రెస్సెస్ డ్రెస్ మెటీరియల్స్ నైటీలు నైట్ డ్రెస్సులు ఇన్నర్ వేర్స్ అన్ని లేటెస్ట్ మోడల్స్, పురుషులకు సంబంధించిన ఫార్మల్ షరట్స్ ఫార్మల్ పాయింట్స్ జీన్స్ టీషరట్స్ కొత్త పైజామాస్ దోతీలు పట్టు పంచలు, ఇన్నర్ వేర్స్ అన్ని రకాలు ఇక్కడ లభిస్తాయి అన్నారు. హోల్ సేల్ ధరలకే వస్త్రాలు అందించడం మా ప్రత్యేకత అని తెలిపారు. లక్కీ టిప్ ద్వారా పట్టుచీర గెలుచుకునే అవకాశం కల్పించామని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, షాపింగ్ మాల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గరుడ సేవకు భారీ ఏర్పాట్లు

- 150 మంది పోలీసులచే ప్రత్యేక భద్రత
- మాడవీధులలో బ్యారికేడ్లు ఏర్పాటు
- అర్ధరాత్రి వరకు గరుడునిపై ఊరేగనున్న శ్రీవారు

తిరుపతి రూరల్, సెప్టెంబర్ 21, మనం న్యూస్: ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతి నగరానికి చేరువలో ఉన్న తు మ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం గరుడసేవ జరుగనుంది. తిరుపతి చంద్రగిరి పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్ ఆధ్వర్యంలో గరుడవాహనసేవ ఏర్పాట్లుపై సమీక్ష చేశారు.

### 150 మంది పోలీసులచే పటిష్ట భద్రత

తుమ్మలగుంట గ్రామంలో జరిగే గరుడసేవకు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులకు భద్రత కల్పించేలా సుమారు 150 మంది పోలీసులు విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆలయ మాడ వీధులలో భక్తుల రద్దీ ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం, గ్రామ శివార్లలో వాహనాల పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడం వంటి పనులు పూర్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం గరుడ వాహన సేవను అర్ధరాత్రి వరకు ఊరేగించేలా నిర్ణయించారు.

# డిసెంబర్ 31 నాటికి ఫైనల్ ఆర్వోఆర్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టండి

- భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్



కర్నూలు, సెప్టెంబర్ 21,మనం న్యూస్ : డిసెంబర్ 31 నాటికి ఫైనల్ ఆర్వోఆర్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.గురువారం విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్ లు, జాయింట్ కలెక్టర్లతో రీ సర్వే కి సంబంధించిన అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ డిసెంబర్ 31 నాటికి రీ సర్వే పూర్తి చేసి సరిహద్దు రాళ్ళు ఏర్పాటు చేసి భూహక్కు పత్రాలను కూడా పంపిణీ గావించి ఫైనల్ ఆర్వోఆర్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని,రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కు పత్రాల పంపిణీ కి సంబంధించి ప్రత్యేక దష్టి సారించిందని అందుకుగాను శనివారం నాటికి ఫేస్ 2 కింద పెండింగ్లో ఉన్న భూ హక్కు పత్రాలు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన మాట్లాడుతూ ఫేస్ 2 కింద పెండింగ్లో ఉన్న భూహక్కు పత్రాలు శనివారం నాటికి పంపిణీ పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్‌కి వివరించారుకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా రెవెన్యూ అధికారి కే మధుసూదన్ రావు,సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి



- పెండింగ్‌లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను శనివారం నాటికి పూర్తి చేయండి
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



కర్నూలు, సెప్టెంబరు, 21, మనంన్యూస్ : రీ సర్వే కు సంబంధించి మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను శనివారం నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా.జి.సజన అదేశించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అన్ని మండలాల తహశీల్దార్లు, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, విఆర్‌ఓలు, విలేజ్ సర్వేయర్లతో రీ సర్వే అంశంపై జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు మొదటి విడతలో 60 గ్రామాలకు రీసర్వే చేశామని, రెండవ విడతలో 18 గ్రామాలు రీసర్వే చేశామని తెలిపారు. ఇప్పుడు మూడవ విడత కింద 160 గ్రామాలు రీసర్వే చేయాలని లక్ష్యాన్ని కేటాయించడం జరిగిందన్నారు.. ప్రణాళికా బద్ధంగా పని చేసి ఈ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రతి రోజు మండల స్థాయి సిబ్బంది అందరూ ఫీల్డ్‌లో ఉన్నారా లేదా అని పరిశీలించడంతో పాటు ఒకవేళ ఎవరైనా సెలవులో ఉంటే వెంటనే ఇంచార్జిలను నియమించి పనులను పూర్తి చేసేలా చూడాలని కె.ఆర్.సి.సి డిప్యూటీ కలెక్టర్‌ను కలెక్టర్ ఆదేశించారు. గ్రౌండ్ ట్రూతింగ్ కి సంబంధించి రోజువారీ లక్ష్యాలు నిర్దేశించడం జరుగుతుందని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించకపోతే చర్యలు తప్పవన్నారు. పెండింగ్ లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ కూడా శనివారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రౌండ్ ట్రూతింగ్ సమయంలోనే కరెక్షన్స్, మ్యుటేషన్స్ పనులు పూర్తి చేసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ లాగిన్‌లో ఎక్కువ శాతం మార్పులు, చేర్పులకు సవరణ చేయాల్సి వస్తే విఆర్‌ఓ, విలేజ్ సెక్రెటరీ ల మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు రీ సర్వే పనులకు సంబంధించి సాధించిన పురోగతి తీవ్ర అసంతప్తి కలిగించిందన్నారు. అందుకే గురువారం సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. నిర్దేశించిన గడువు లోపు అన్ని మండలాల్లో ఫైనల్ ఆర్‌ఓఆర్ పూర్తి చేయాలన్నారు. సమావేశానికి హాజరు కాని నందవరం విఆర్‌ఓ మీద చర్యలు తీసుకోవాలని డిఆర్‌ఓను కలెక్టర్ ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య రీ సర్వే ప్రక్రియ పురోగతిపై మండలాల వారీగా సమీక్షిస్తూ, పెండింగ్‌లో ఉన్న భూహక్కు పత్రాలను త్వరితగతిన పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్‌కి సంబంధించి ఒక రోవర్‌కి ఒక టీమ్ ఉంటే 100 ఎకరాలు, అదే 2 టీమ్స్ ఉంటే 160 ఎకరాలు చేయాలని నిర్దేశించారు. రెండు రోవర్‌లు ఉంటే 200 ఎకరాలు చేయాలని చెప్పడం జరిగిందని కానీ ఎవరూ కూడా నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం లేదని, ఇప్పటినుండి నిర్దేశించిన లక్ష్యాలను సాధించకుంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్ పని పూర్తి కాగానే మూడు రోజులలో ఎల్పిఎమ్ జెనరేట్ చేయాలని సంబంధిత సర్వే అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అసైన్మెంట్ రివ్యూ కమిటీ కొత్తగా గుర్తించిన అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్ నందు అప్లోడ్ చేయడం లో తక్కువ పురోగతి సాధించారని, పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల వివరాలను త్వరితగతిన అప్లోడ్ చేయాలన్నారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్‌ఓ మధుసూధన్ రావు, కె.ఆర్.సి.సి డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్న లక్ష్మి, సర్వే ఏడి విజయ సారథి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి దినోత్సవం

- ప్రపంచ శాంతి ప్రతిజ్ఞ




నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 21. మనంన్యూస్ : సెప్టెంబర్ 21వ తేదీ ప్రపంచ శాంతి దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రావు కళాశాలలో లయన్స్ క్లబ్ నంద్యాల అధ్యక్షులు పివి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి.రవికష్ణ, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు ముఖ్యవక్తులుగా పాల్గొని ప్రసంగించారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 2001 ఒకటవ సంవత్సరం నుండి ప్రతి ఏటా ఐక్యరాజ్యసమితి పిలుపుమేరకు సెప్టెంబర్ 21వ తేదీన ప్రపంచ శాంతి దినోత్సవం నిర్వహిస్తున్నారు అని తెలిపారు.''వివక్ష ఆపండి- శాంతి స్థాపన చేయండి''( స్టాప్ రేసిజం -బిల్డ్ పీస్) ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరం ప్రపంచ శాంతి దినోత్సవ నినాదంగా ప్రకటించిందని అన్నారు. అనాదికాలం నుండి ఆధునిక కాలం వరకు జాతుల మధ్య ,దేశాల మధ్య యుద్ధాల వల్ల రక్తపాతం జరిగి లక్షలాదిమంది ప్రాణాలు కోల్పోవడం కుటుంబాలు అనాధలుగా నిలవడం చూస్తున్నామని, ఈ యుద్ధాలు అంతరించి దేశాలు, సమాజాలు,ప్రజలు ప్రపంచంలో శాంతి స్థాపన కోసం పని చేయవలసిన అవసరం ఉందని ఐక్యరాజ్యసమితి పిలుపు ఇచ్చిందని తెలిపారు. ప్రజలు స్నేహ సహృద్భావ వాతావరణంలో జీవించాల్సిన అవసరం ఉందని అన్నారు.డాక్టర్.సహదేవుడు మాట్లాడుతూ ప్రపంచ శాంతి స్థాపనలో భారతదేశం పాత్ర అద్వితీయమని ,బుద్ధుని నుండి గాంధీ, మదర్ తెరిసా వరకు ప్రపంచంలో శాంతి స్థాపన కోసం విశేష కృషి జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ''ప్రపంచ శాంతి స్థాపనలో భారతదేశం పాత్ర'' అన్న అంశంపై జరిగిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన ఇమ్రాన్, అఖిల్, రేహాన్ లకు నంద్యాల లయన్స్ క్లబ్ బహుమతులు అందజేసింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు ప్రపంచ శాంతి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,కార్యదర్శి సోమేశుల నాగరాజు, కళాశాల ప్రిన్సిపల్ సుంకయ్య, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్య



దేవనకొండ సెప్టెంబర్ 21, మనం న్యూస్ : మండల ఫరిధిలోని గుండ్లకొండ మజార గ్రామమైన ఎంకే కొట్టాలకు గ్రామానికి చెందిన జింకల మహబూబ్ బాషా (38) అనే రైతు ఆత్మహత్య చేసుకుని మతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు వివరాలు మేరకు పటేల్ సాహెబ్ కుమారుడు మహబూబ్ భాష గ్రామంలో 9.50 ఎకరాల వ్యవసాయ భూమి సాగు చేస్తున్నాడు. అయితే ఈ యేడాది సకాలంలో వర్షాలు రాక పంటలు పండలేదు.ఈ కారణంగా అప్పులు చేసి తన పొలంలో 4 బోర్లు వేయించారు.అయితే భగవంతుడు కనికరించకపోవడంతో నీళ్ళు పడలేదని అయినా ఏదో ఒక చిన్న ఆశతో ఒక బావి కూడా తవ్వారంట అక్కడ కూడా నీటి జాడ కనిపించకపోవడంతో నిరుత్సాహంతో అప్పులను గుర్తుకుతెచ్చుకున్న రైతు మహబూబ్ భాష గడచిన మూడు రోజుల క్రితం క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.అయితే మూడు రోజులుగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మతి చెందడం జరిగిందన్నారు. మతి చెందిన రైతుకు భార్య ముగ్గురు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు.ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.ప్రభుత్వమే వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

- రూ. 60 లక్షలతో తాగునీటి, సీసీ రోడ్డు నిర్మాణ పనులు
- సర్వ సభ్య సమావేశంలో ఎంపీపీ వై. గిరిజమ్మ



మంత్రాలయం, సెప్టెంబర్ 21, మనం న్యూస్) : మండలంలోని గ్రామాల ప్రజలు జగనన్న సురక్ష ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వై. గిరిజమ్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, ఎంపీడీవో మణిమంజరి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు అభివద్ధి వివరాలను సమావేశంలో తెలియజేశారు. అనంతరం ఎంపీపీ వై. గిరిజమ్మ మాట్లాడుతూ, వర్ష కాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి 30వ తేది నుంచి జరగబోయే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముందుగా వైద్యాధికారులు ఇంటింటికీ వచ్చి సర్వే చేసిన తర్వాత జిల్లా కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేక వైద్యాధికారుల ద్వారా వైద్య సేవలు అందించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారన్నారు . కాబట్టి అవసరమైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కల్లుదేవకుంట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించడమే కాకుండా నెలకు 20 కాన్పులు చేయడం ఎంతో అభినందనీయం. గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేసుకుని సంక్షేమ పథకాలు పొందాలని కోరారు. కల్లుదేవకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తాగునీటి పైపు లైన్, విధీ దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అంతే కాకుండా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సహకారంతో మండలంలో సచివాలయ భవనాల నిర్మాణాల్లో భాగంగా 20 భవనలకు గాను 18 భవనాలు నిర్మాణంలో ఉండగా 10 పూర్తి కాగా, 8 ప్రారంభించడం జరిగిందన్నారు . 25 ఆర్బీకే కేంద్రాల్లో 4 పూర్తి కాగా 1 ప్రారంభోత్సవం జరిగింది. వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలు 19 మంజూరు కాగా, 8 నిర్మాణంలో ఉండగా 3 పూర్తి అయ్యాయి. చెట్నేహళ్లి, సూగూరులో అసలు ప్రారంభం కాలేదు.త్వరలోనే పెండింగ్‌లో ఉన్న భవనాల నిర్మాణ పనులను గుత్తేదారులు సకాలంలో నిర్మిస్తే ప్రభుత్వం ఇప్పుడు వారం వారం జరిగిన పనులకు డబ్బులు చెల్లించడం జరుగుతుంది. అంతే కాకుండా ఎన్.ఆర్.జీ.ఎస్. ద్వారా రూ. 60 లక్షలు నిధులు మంజూరు అవుతాయని, అయితే ఆర్డబ్ల్యూఎస్‌కు రూ. 30 లక్షలు, పంచాయతీ రాజ్ శాఖకు రూ. 30 లక్షలు కేటాయించి గ్రామాల్లో నెలకొన్న తాగునీటి, సీసీ రోడ్లు డ్రైనేజీ సమస్య ను పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. జగనన్న కాలనీల్లో ఎక్కడైనా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాల వివరాలను మా దష్టికి తీసుకుని వస్తే వెంటనే తొలగిస్తామని హామీ ఇచ్చారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. మండలంలో 2535 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టగా అందరికీ సకాలంలో బిల్లులు కూడా రావడం జరిగిందన్నారు. మండలంలోని ఇంటింటికీ రేషన్ పంపిణీలో భాగంగా ఎండీవోలు ఇంటింటికీ వెళ్లి ఖచ్చితంగా సరుకులు అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మండలంలో 36 రేషన్ షాపులు ఉండగా 19196 రేషన్ కార్డుల ద్వారా 305 కేజీల చక్కెర,2.95 టన్నుల రేషన్ ను పంపిణీ చేయడం జరుగుతుందని. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2.70 లక్షల పని దినాలకు గాను 2.18 లక్షల పని దినాలు పూర్తి. 1508 ఇళ్లకు 90 రోజులు ఉపాధి కల్పించి వేతనాలు కూడా చెల్లించడం పూర్తి అయిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలు మూసివేయండి



నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 21. మనం న్యూస్ : ఈనెల 22వ తేదీ శుక్రవారం నంద్యాల పట్టణంలో వినాయక నిమజ్జోత్సవాన్ని పురస్కరించుకొని శాంతి భద్రతల దష్ట్యా మద్యం దుకాణాలను మూసివేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ పి ఎక్సైజ్ చట్టం, 1968 లోని సెక్షన్ 2001 ప్రకారం పట్టణంలో ఉన్న అన్ని మద్యం రిటైల్ అవుట్‌లెట్‌లు /28 బార్‌లు, ఇతర బెల్ట్ షాపులు, కల్లు దుకాణాలు మూసివేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ప్రజా శాంతి మరియు ప్రశాంతత పరిరక్షణ కోసం ''గణేష్ విగ్రహాల నిమజ్జనాలు మరియు ఊరేగింపుల'' దష్ట్యా నంద్యాల పట్టణంలో ఈ నెల 22 వతేదీ ఒకరోజు మద్యం దుకాణాలన్నీ మూసివేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలు పేర్కొన్నారు.

## భద్రత ఇవ్వలేని జిపియస్ విధానం మాకు వద్దు

- యుటిఎఫ్



ప్యాపిలి సెప్టెంబర్ 21, మనం న్యూస్ : భద్రత కల్పించలేని గ్యారంటీ పెన్షన్ స్కీమ్ (జి పి యస్) విధానాన్ని కేబినెట్ సమావేశంలో ఆమోదించడము దుర్మార్గమని యుటిఎఫ్ ప్యాపిలి మండల నాయకులు విమర్శించారు.గ్యారంటీ అనేది పేరు లోనే ఉంది తప్ప వాస్తవానికి ఫించను ఇవ్వడంలో లేదని తెలిపారు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో వారంలోనే సిపియస్ విధానాన్ని రద్దు చేస్తామని ఊరూరా ఊదరగొట్టిన ప్రస్తుత ముఖ్యమంత్రి గారు ఇప్పుడు జి పి యస్ విధానాన్ని ఆమోదించడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉద్యోగులకు సకాలంలో జీతం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు మరో కొత్త నాటకానికి తెర లేపిందని దుయ్యబట్టారు.జి పి యస్ బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం చేసినట్లు వచ్చిన వార్తలను వ్యతిరేకిస్తున్నామని,జి పి యస్ అమలును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించమని,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.జి పి యస్ విధానం సిపియస్ విధానానికి మరో ప్రతి రూపం తప్ప దీనివల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎలాంటి ఉపయోగం లేదని,పదే పదే ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నా ప్రభుత్వం మొండిగా జిపియస్ అమలు చేయడానికి సిద్ధపడటం అభ్యంతరకరమని అన్నారు. పాత పెన్షన్ విధానం మాత్రమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని యుటిఎఫ్ నాయకులు నల్ల రిబ్బన్ ధరించి విధులకు హాజరయ్యారు.వీరిలో మండల శాఖ అధ్యక్షులు కష్ణా నాయక్, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, ఆర్థిక కార్యదర్శి మధు, మండల కార్యదర్శి రాజన్న, జిల్లా కౌన్సిలర్లు బొజ్జన్న, హరి నారాయణ, లోకేశ్వరి, పాల్, మాబాషా, సాలయ్య, షరీఫ్, నాగ మద్దయ్య, నాగాంజనేయులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## చట్టం ఎవరికి చుట్టం కాదు

- న్యాయస్థానంలో చంద్రబాబు తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలి
- తొడలు కొట్టి, మీసాలు తిప్పితే తప్పు ఒప్పయి పోదు
- న్యాయస్థానానికి,చట్టానికి ఎవరిపైనా కక్ష ఉండదు
- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్



కర్నూలు, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : చట్టం ఎవరికి చుట్టం కాదు.అని తెలుగుదేశం పార్టీ నేతలు చట్టానికి కట్టుబడి ఉండాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ హితవు పలికారు.ఈ మేరకు గురువారం నాడు సుభాష్ చంద్రబోస్ తన కార్యాలయంలో పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అవినీతికి పాల్పడినట్లు పక్కా ఆధారాలను సి.ఐ.డి పోలీసులు కోర్టుకు సమర్పించినందువల్లే చట్టం ప్రకారం కోర్టు చంద్రబాబుకు జుడీసియల్ రిమాండ్ విధించారని బోస్ వివరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు చట్టాలను గౌరవించి న్యాయస్థానంలో న్యాయబద్ధమైన ప్రక్రియను అనుసరించకుండా కొందరు తెలుగుదేశం నేతలు అసెంబ్లీలో, బయట తొడలు కొట్టి మీసాలు తిప్పితే చంద్రబాబు చేసిన తప్పులు ఒప్పయి పోవని బోస్ అన్నారు. న్యాయ స్థానానికి చట్టానికి ఎవరి పైనా కక్ష ఉండదన్న కనీస జ్ఞానం తెలుగుదేశం పార్టీ నాయకులకు లేకపోవడం వారి అజ్ఞానానికి నిదర్శనమని సుభాష్ పేర్కొన్నారు. అవినీతిలో భాగస్వామ్యులైనా ప్రతి ఒక్కరి విషయంలో చట్టం తనపని తను చేసుకుంటూ పోతుందని బోస్ వెల్లడించారు.లోకేష్ కూడా అవినీతికి పాల్పడి తప్పులు చేశాడు కాబట్టే రాష్ట్రం వదిలి పారిపోయి డిల్లీలో దాక్కు న్నాడని బోస్ ఆరోపించాడు. తప్పు చేసిన వాళ్ళు ఎక్కడ దాక్కున్నా చట్టానికి చిక్కక తప్పదని హెచ్చరించారు. చంద్రబాబు అరెస్ట్ పట్ల బాలకష్ణ తెలుగుదేశం ఎమ్మెల్యేలు అసెంబ్లీలో వ్యవహరిస్తున్న తీరును ప్రజలు హర్షించరని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పైన ప్రభుత్వంపైనా తప్పుడు ఆరోపణలు చేస్తే తెలుగుదేశం నాయకులను ప్రజలు తరిమికొడతారని సుభాష్ హెచ్చరించారు.

## గిరిజన బాలికలకు కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

- గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవీంద్రబాబును కలిసిన టీఎస్ఎఫ్ నాయకులు



కర్నూలు, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : కర్నూలు నగరంలో గిరిజన బాలికలకు కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని గురువారం విజయవాడలోని గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవీంద్రబాబుని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీ ఎస్ ఎఫ్) జాతీయ అధ్యక్షుడు కె అక్కులప్ప నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, రాష్ట్ర కార్యదర్శిఎం.విష్ణు నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఎంతో మంది గిరిజన బాలికలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారికి కాలేజ్ హాస్టల్లేకపోవడంతో ఉన్నత చదువులు చదవలేక గిరిజన బాలికలు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు కాబట్టి తక్షణమే ప్రభుత్వం గిరిజన బాలికలకు కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీ ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కార్యచరణను విజయవంతం చేయండి

- ఫ్యాప్టో




కర్నూలు సెప్టెంబర్ 21, మనం న్యూస్ : రాష్ట్రంలో సుమారు మూడున్నర లక్షల మంది ఉద్యోగులకు సంబంధించి ప్రస్తుత ముఖ్యమంత్రి ఆనాటి ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో గల్లి గల్లిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని మేము అధికారంలోకి వచ్చిన ఒక వారంలోపే అమలు చేస్తామని చెప్పి కమిటీలతో కాలయాపన చేసి చివరకు జిపిఎస్ అమలు చేస్తామనీ అందుకు అనుగుణంగా మంత్రి మండలిలో జిపిఎస్ బిల్లుకు ఆమోదం తెలపడానికి నిరసనగా రాష్ట్ర ఫ్యాప్టో నాయకత్వం ఉద్యమ కార్యచరణను ప్రకటించిందని రాష్ట్ర ఫ్యాప్టో కో చైర్మన్ కే. ప్రకాశ్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.హదయ రాజు,జిల్లా ఫ్యాప్టో చైర్మన్, సెక్రటరీ జనరల్ ఎస్ .గోకారి జి తిమ్మప్పలు స్థానిక సలాం ఖాన్ ఎస్టియు భవన్లో జరిగిన ఫ్యాప్టో ముఖ్య నాయకుల సమావేశంలో తెలిపారు. పాత పెన్షన్ విధానం ఓపిస్ సాధించేంత వరకు పోరాటం చేస్తామని నాయకులు తెలిపారు.ఈ ఉద్యమం నకు ఏపిసిపిఎస్ ఇ ఏ వాళ్ళు ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారు.ఈ ఉద్యమంలో కలసి వచ్చే అన్ని ఉపాధ్యాయ మరియు ఉద్యోగ సంఘాలను ఆహ్వానిస్తున్నాం అని రాష్ట్ర నాయకులు తెలిపారు. ఉద్యమ కార్యచరణ : 1).22 .9 .23న ఉద్యోగులు ఉపాధ్యాయులు అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు కావాలని హాజరుకావాలని, 2) 23 9 23న సాయంత్రం తాలూకా కేంద్రాలలో నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టాలని, 3).25 .9 .23న చలో కలెక్టరేట్ కార్యక్రమానికి ఉద్యోగులు ఉపాధ్యాయులు హాజరై ఉద్యమకార్యాచణను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ నుండి యస్. జయ రాజు ఎస్‌టియు నుండి టీకే జనార్ధన్ ఎపిటిఎఫ్ 1938 నుండి ఎస్. ఇస్మాయిల్, ఐ మరియానందం ఏపీటీఎఫ్ 257 నుండి ఎం రంగన్న,హెచ్ఎంఎ నుండి వై. నారాయణ, శ్రీనివాస్ యాదవ్ అప్టా నుండి ఆర్ సేవాలాల్ నాయక్ బిటిఏ నుండి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధారాలు లేని ఆరోపణలు తిక్కారెడ్డి మానుకోవాలి



మంత్రాలయం, సెప్టెంబర్ 21, (మనం న్యూస్) : ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పై, టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరికాదని వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని వైఎస్సార్సీపీ మండల ఇన్‌చార్జ్ వ్యవసాయ సలహా మండలి సభ్యులు సి.వి. విశ్వనాథ్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన మంత్రాలయంలోని ఎంపీడీవో కార్యాల యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పై ఇసుక, మద్యం, రేషన్ తీసుకున్నారని, తీసుకోలేకపోతే ఉరుకుంద ఈరన్న స్వామిదే వస్థానంలో ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు కదా, సవాల్‌కు మా ఎమ్మెల్యే ఎప్పుడు సిద్ధమన్నారు. నీలాగా ప్రభుత్వ గోడౌన్‌లో నిల్వ ఉన్న ప్రభుత్వ బియ్యంను తన బియ్యంగా చూపించి వ్యాపారుల వద్ద కోట్లాది రూపాయలు డబ్బులు తీసుకుని వారికి సమాధానం చెప్పలేకపోవడంతో వారునీపై పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేయలేదా..నువ్వు జైలుకు వెళ్లి రాలేదా చెప్పాలన్నారు.మా ఎమ్మెల్యే గురించి మాట్లాడే ముందు నీ చరిత్ర ఏమో గతాన్ని గుర్తు చేసుకుని మాట్లాడితే బాగుంటుంది. నీవు నీ రాజకీయ లబ్ధి కోసం ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరు గుర్తు పెట్టుకోవాలని కోరారు .నాల్గవ సారీ కూడా ఎమ్మెల్యే గా వై. బాలనాగిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడం, నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అని పనులు పూర్తి చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## భూస్వాములకు మేలు చేసే అసైన్‌మెంట్ ల్యాండ్ సవరణ వద్దు



పత్తికొండ, సెప్టెంబర్ 21, మనం న్యూస్: భూ స్వాముల కు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మేలు చేసే అసైన్మెంట్ ల్యాండ్ సీలింగ్ సర్వే చట్టసరణ వద్దని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సూపరిండెంట్ వీరమ్మకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం, అనుబంధ సంస్థ నాయకులు వెంకటేష్ రెడ్డి దస్తగిరి గోపాలు మాట్లాడుతూ ప్రభుత్వం అసైన్మెంట్ చట్టం 9/77 ప్రకారం రాష్ట్రంలో గతంలో పేదలకు ఇచ్చిన భూములను ఇచ్చిన భూములను ప్రస్తుతం అనుభవంలో ఉన్న వారికి ఇవ్వాలని నిర్ణయించడం తగద న్నారు.ఇలా చేస్తే పేద ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుం దన్నారు. ప్రజాభిప్రాయం లేకుండా ప్రజల ప్రమేయం లేకుండా ఇలాంటి చట్టాలను తీసుకువచ్చి అమలు చేయడం ప్రభుత్వం మానుకోవాలని వారు హితవు పలికారు.

## గురజాడ అభ్యుదయానికి అడుగు జాడ

- అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ



పత్తికొండ సెప్టెంబర్ 21మనం న్యూస్ : స్థానిక శాంతి టాలెంట్ స్కూల్‌లో అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు161వజయంతినీ గురువారం ఘనంగా నిర్వహించారు.అరసం జిల్లా ప్రధా న కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ లక్ష్మి కలిసి గురజాడ అప్పారావు చిత్ర పటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ గురజాడ అభ్యుదయానికి అడుగు జాడ అన్నారు.గిడుగు రామమూర్తి పంతులు గారితో కలిసి వాడుక బాషా ఉద్యమాన్ని న డిపించారు.గురజాడ రచనలు నేటి యువ కవులకు మార్గదర్శి అన్నారు.తన కవితలు సరళ మైన భాషలో రచించి సామాన్య ప్రజలకు కూడా అర్థం అయ్యేవిదంగా రాశారు అన్నారు. సాంప్రదాయ పద్ధతిలో కాకుండా తను స్వతహాగా ముత్యాల సరాలు అనే నూతన వరవడిని సష్టించుకున్నారు అన్నారు. కన్యాశుల్కం,దేశభక్తి మొదలగు రచనలు సామాజిక రుగ్మతలను ఎత్తి చూపాయి.గొప్ప సంఘ సంస్కర్త గురజాడ అ న్నారు. కులమతాల పైన తన కవిత ఖడ్గం జులిపించారాన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రహం తుల్ల,హమీద్,విజయ భార తి, యోగేశ్వర్, మహబూబి, ఈశ్వరి, స్ఫూర్తి మొదలగు వారు పాల్గొన్నారు.

## రేపు రగ్బీ అండర్-18 క్రీడాకారుల ఎంపిక

కర్నూలు, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : ఈనెల 23వ తేదీన స్థానిక బి.కాంప్ క్రీడా మైదానంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్- 18 బాలబాలికల జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. 2005, 2006 ,2007 సంవత్సరాలలో జన్మించిన వారికి అర్హత ఉంటుందన్నారు. ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ 1 2 తేదీలు కర్నూల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి రగ్బీ ఛాంపియన్షిప్లో పాల్గొంటారని ఆయన తెలిపారు ఆసక్తిగల విద్యార్థులు 10/-రూపాయల దరఖాస్తులు చెల్లించి ఎంపికలో నేరుగా పాల్గొనవచ్చన్నారు.

# వంద శాతం జిఈఆర్ సాధించాలి



- మన బడి నాడు నేడు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి

కర్నూలు, సెప్టెంబర్ 21, మనం న్యూస్: రాష్ట్రంలో వంద శాతం జి.ఈ.ఆర్ సాధించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.గురువారం అన్ని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లనుతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి వీడియో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన కలెక్టర్ ఛాంబర్ నుండి సంబంధి త అధికారులతో మరియు మినీ కాన్ఫరెన్స్ నుంచి జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్నారు.గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియోలో 7,535 సచివాలయాలు వంద శాతం సాధించాయని, మిగిలిన సచివాలయంలో కూడా వంద శాతం సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మనబడి నాడు నేడు పనులకు సంబంధించి నిధులకు కొరత లేదని, అదనపు తరగతి గదుల నిర్మాణము వెంటనే పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని, వీటిని కలెక్టర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. కిచెన్ షెడ్స్, నీటి సమస్యలు ,టాయిలెట్స్ కు పర్మిషన్లు ఇస్తున్నామని, వాటిని పూర్తి చేసుకోవాలని ఆదేశించారు . ఫర్నిచర్, టీచింగ్ బోర్డ్స్ మొదలగు వాటికి కూడా అనుమతులు ఇస్తున్నామని వాటిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు .క్రొత్తగా జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్, మహిళా పోలీసు, వెల్ఫేర్ అసిస్టెంట్ పాఠశాలలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి టికెట్ రైజ్ చేసి వాటిని సరిచేసుకునే అవకాశం చేసుకోవాలని ఆదేశించారు .పాఠశాలలకు 13 సంవత్సరాల కిందట వంట పాత్రలు సరఫరా చేయడం జరిగిందని, ఇప్పుడు జగనన్న గోరుముద్ద కింద క్రొత్తగా వంట పాత్రలు సరఫరా చేస్తున్నామని, వాటిని పద్ధతి ప్రకారము వాడుకోవాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించి సెప్టెంబరు 30వ తేది నాటికి పిఎం కిసాన్ రైతుల ఈ-కెవైసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ కు సంబంధించి ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయిన వాటికి మౌలిక సదుపాయాలు అందజేయాలన్నారు. అక్టోబరు నెలలో జగనన్న ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించే అవకాశం ఉన్నందున పెండింగ్ ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి సంబంధించి పెండింగ్ ఉన్న బిల్లులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జగనన్న తోడుకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు ఋణాలు మంజూరు చేయాలన్నారు. వైఎస్సార్ బీమాకు సంబంధించి పెండింగ్ ఉన్న క్లైయిమ్స్‌ను త్వరితగతిన డిస్పోజ్ చేయాలన్నారు. ఏపి సేవ సర్వీసులు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలన్నారు.వైద్యానికి సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష అమలు పై వాలంటీర్లు ప్రజలకు మెరుగైన అవగాహన కల్పించేలా వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. అదే విధంగా డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా అనే అంశానికి సంబంధించిన బ్రోచర్ ను రూపొందించడం జరి



గిందని, ఈ అంశంపై ప్రజలకు మెరుగైన అవగాహన కల్పించాలన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు సంబంధించి రక్తహీనతను నివారించేందుకు గాను గర్భిణీ స్త్రీలకు టేక్ హెం రేషన్ తప్పనిసరిగా అందేలా చూడాలన్నారు. బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల న్నారు. అందుకుగాను టోల్ ఫ్రీ నెంబర్ 1098 నంబర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిఓఎంఎస్.39ను విడుదల చేయడం జరిగిందని, జిల్లాల వారీగా బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే హాట్‌స్పాట్‌లను గుర్తించి, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎస్‌హెచ్‌జి కుటుంబాలు, ఎస్‌హెచ్‌జి గ్రూపులు, ఎస్‌హెచ్‌జి విలేజ్ ఆర్గనైజేషన్లు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఎస్‌హెచ్‌జి సభ్యులందరికి నిర్దిష్ట అవగాహన కార్యక్రమాలను చేపట్టడం ద్వారా బాల్య వివాహ కో రహితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పిస్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి దిగ్బంధం

- పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకుచట్టబద్ధత కల్పించాలని డిమాండ్
- ఎమ్మార్పిస్ జిల్లా కో కన్వీనర్ రెడ్డీపోగు భాస్కర్ మాదిగ



వెల్దుర్తి, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : మహా జననేత మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎంఆర్పిఎస్ జిల్లా కో కన్వీనర్ రెడ్డి పోగు భాస్కర్ ఆధ్వర్యంలోవెల్దుర్తి జాతీయ రహదారి 44 పై డోన్ రైల్వే గేట్ల వద్దవున్నా జాతీయ రహదారినీ దిగ్బంధం చేసారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుపతి వెంకటేశ్వర స్వామి సాక్షిగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారు, అంతేకాకుండా బిజెపి. మా ప్రభుత్వం వస్తే వంద రోజుల్లోనే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేస్తామని నమ్మించి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న ఎస్సీ వర్గీకరణ కు బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించకుండా మాదిగలను నమ్మించి నయవంచన చేస్తుందనీ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి బిజెపి కార్యవర్గ సమావేశంలో శ్రీరాముడు సాక్షిగా ఎస్సీ వర్గీకరణను బలపరుస్తూ తీర్మానం చేశారు. అనేకసార్లు బిజెపి పెద్దలు మాదిగ వేదికలు మీదకు వచ్చి ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించారు . అయినా ఎస్సీ వర్గీకరణ పట్ల కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయడం లేదని తమ పార్టీ మూల సిద్ధాంతకర్త అయిన పండిట్ దీన్ దయాల్ అంత్యోదయ స్ఫూర్తికి అనుకూలమని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుంటారు కానీ అది నిజము కాదనిఏద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎస్సీ వర్గీకరణ విషయంలో మౌనంగా ఉన్నారనీ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు తీర్మానం చేసి పంపాలని కోరారు. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చారంటే మాదిగలు ఓట్లు వేశారన్న విషయం మర్చిపోయి మాదిగలను చిన్న చూపు చూస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాగే వ్యవహరిస్తే మాదిగల గుండెల్లో రగిలే మంటల సాక్షిగా 2024, ఎన్నికల్లో తిరుగుబాటు తప్పదని మాదిగల ఆగ్రహానికి గురవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ సీనియర్ నాయకులు రెడ్డీ పోగు రత్నమయ్య మాదిగ , పసుల దేవధానం మాదిగ,కలుగోట్ల బడోళ్ళ వెంకటేశ్వర్లు మాదిగ, తోళ్ల యోగేశ్వరుడు మాదిగ, కలుగోట్ల ఎమ్మార్పిస్ గ్రామ అధ్యక్షులు నక్కలి వేంకటేష్ మాదిగ,బజారు మాదిగ, సాలరాజు మాదిగ, చంద్ర మాదిగ, దేవరాజు మాదిగ, రత్నం మాదిగ,ఎల్లరాజు మాదిగ, మరియు ఎమ్మార్పిస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం కావాలంటే టిడిపి రావాలి

- టి.జి భరత్



కర్నూలు, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : రాష్ట్రంలో ప్రజాస్వామ్య ఉండాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని 52వ వార్డు పరిధిలోని సాయి బాబా సంజీవ నగర్లో ఆయన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. వారి సమస్యలు తెలుసుకొని టిడిపి సూపర్ 6 పథకాలు వివరించారు. చంద్రబాబు నాయకత్వం ఉంటే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ప్రజల జీవితాలు మారతాయన్నారు. చంద్రబాబుని స్కిల్ డెవలప్మెంట్ కేసులో అన్యాయంగా అరెస్టు చేశారన్నారు. ఆయన జైలులో ఉన్నప్పటికీ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్రుతంగా తీసుకెళ్తున్నట్లు చెప్పారు. టిడిపి వస్తే యువతకు ఉద్యోగాలు వస్తాయని, రాష్ట్రం అభివృద్ధిలో నంబర్ వన్‌గా ఉంటుందన్నారు. మాయమాటలు చెప్పే వ్యక్తులను నమ్మకుండా ప్రజలు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కర్నూల్లో తాను గెలిస్తే ప్రజలకు మంచి పాలన అందిస్తానని తెలిపారు. తనకు ఓటువేసి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బొల్లెద్దుల రామకష్ణ, నాగన్న, శ్రీనివాసులు, ప్రసాద రావు, వెంకటేష్, శంకర్, గోపి, శాంతప్ప, పద్మావతమ్మ, ఉషా రాణి, షబీర్, సత్యనారాయణ, సత్యం, హనుమంతప్ప, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే 106 చెరువులకు నీళ్లు నింపాలి

- పి.రామచంద్రయ్య
- చెరువులను పరిశీలించిన సిపిఐ ప్రతినిధి బందం



పత్తికొండ, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : హం ద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా జిల్లాలోని 106 చెరువులకుయుద్ధ ప్రాతిపదికన తక్షణ మే నీళ్లు నింపి,పంట పొలాలను కాపాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య డిమాండ్ చేశారు.గురువా రం సిపిఐ ప్రతినిధి బందం నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ చెరువుతో పాటు చందోలి చెరువు,తుగ్గలి మండలం ముక్కెళ్ల, మారెళ్ళ,బొందిమడుగుల, ఆర్ఎస్ పెండేక ల్,రాంపల్లి,చెన్నంపల్లి,పగిడిరాయి,జొన్నగిరి, తుగ్గలి, రాతన గ్రామాలలో ఉన్న చెరువులను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా పి.రామచంద్రయ్య మాట్లాడుతూ రాష్ట ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు రోజుల క్రితం పత్తికొండ,డోన్ నియోజకవర్గాల లోని కటారు కొండ, ఆలంకొండ గ్రామాల దగ్గర ఎంతో హడావుడిగా 77 చెరువులకు నీళ్లు వదులుతున్నామని బటన్ నొక్కి ప్రారం భించారని,అయితే 77 చెరువులు కాకుండా కేవలం 44 చెరువులకు మాత్రమే నీళ్లు వదులుతున్నట్లు అధికారులు లెక్కలు చెప్పడాన్ని తప్పు పట్టారు. నెల రోజుల క్రితం శ్రీశైలం రిజర్వాయర్‌లో నీటి లభ్యత ఉన్నప్పు డు చెరువులకు నీళ్లు నింపింటే రైతులకు ఉపయోగకరంగా ఉండేదన్నారు. ఖరీఫ్ సీజ న్ గడువు ఈనెల ఆఖరితో ముగుస్తుందని, పెండింగులో ఉన్న పైపులైన్ పనులను పూర్తిచేసి హంద్రీనీవా ద్వారా జిల్లాలోని 10 6 చెరువులకు యుద్ధ ప్రాతిపదికన నీళ్లు నింపి, పంట పొలాలను కాపాడాలన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనా థ్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న డోన్ నియో జకవర్గంలో అనేక చెరువులకు నీళ్లు నింపా రని, పత్తికొండ నియోజకవర్గంలో ఒకటి, రెండు చెరువులకు తప్ప, ఎక్కడ కూడా నీ ళ్లు నింపింది లేదన్నారు. చెరువులకు నీళ్లు నింపే ప్రక్రియ పాలకులకు ఎన్నికల నినాదంగా మారిపోయిందని 2024 లో జరిగే ఎన్ని కల్లో లబ్ధి పొందడానికి రైతులకు సాగునీరు గ్రామాలు తాగునీరు ఇస్తున్నట్లు ఫోజులు తప్ప ఎలాంటి చిత్తశుద్ధి లేదని, ప్రధానంగా పత్తికొండ నియోజకవర్గం చెరువులకు నీళ్లు నింపే దాఖలాలు లేవన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి ర సూల్, సిపిఐ పత్తికొండ, తుగ్గలి మండల కార్యదర్శులు డి.రాజా సాహెబ్, సుల్తాన్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, వెంక టేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్నకు మైనారిటీ నాయకులు సంఘీభావం

- మంత్రాలయంలో కొనసాగుతున్న దీక్షలు
- బయటికి వచ్చే వరకు మా పోరాటం ఆగదని
- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి

మంత్రాలయం, సెప్టెంబర్ 21, (మనం న్యూస్) : చంద్రబాబు నాయుడు బయటికి వచ్చే వరకు మా పోరాటం ఆగదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం చంద్రబాబుకు మద్దతు గా మేము సైతం అంటు ముస్లిం మైనారిటీలు కుర్చున్న రీలే నిరహా?ర దీక్షలో పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి అక్రమ అరెస్టు చేసి సంబరాలు చేస్తుకుంటున్న వైసీపీ నాయకులకు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెపుతాం అని పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ఈ దీక్షలో కుర్చున్నావారు మైనారిటీ నియోజకవర్గం అధ్యక్షులు టిపుసుల్తాన్,రాష్ట్ర కార్యదర్శి ఉమర్ సాబ్, దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు సాయిబాబా, జిల్లా కార్యదర్శి అబ్దుల్ రహ్మాన్, వగరూరు అబ్దుల్ సాబ్, కోసిగి ఖలదర్ సాబ్, గౌస్, ఉసేన్ సాబ్,బెళగల్ ఉసేని,తో పాటు దాదాపు 100 మంది దీక్ష లో కుర్చున్నావారు. దీక్ష కు సంఘీభావం తెలియజేసిన వారు తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప దేని, తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పన్నాగ నాగషేన స్వామి ,బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, బిసి సెల్ అధ్యక్షులు మాధవరం అమర్నత్ రెడ్డి, అశోక రెడ్డి,రమేష్ గౌడ్, విజయ రామిరెడ్డి,చిన్న తుంబళం వీరేష్ గౌడ్,బిసి సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, వట్టేప్ప నరసింహులు, మేకల నరసింహులు,గవిగట్టు ఈరయ్య,చిన్న భూంపల్లి మాజీ సర్పంచ్ నరసింహులు, జంపాపురం మాజీ సర్పంచ్ క్రిష్ణ రెడ్డి,చిన్న ఈరయ్య,ప్రభాకర్ రెడ్డి, గుండేష్, వగరూరు పవన్ కూమర్ రెడ్డి, గోపాల్, కంబళదిన్ని శీను, యస్‌సిసెల్ నాయకులు మారేప్ప, యోబు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అంబటి ఆ పదవికి అనర్హుడు

- టిడిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి

కర్నూలు, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి మదమెక్కి మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించిన వాడు ఇలాంటి వ్యక్తి మంత్రిపదవికి అనర్హుడనీ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, వారిని వెంటనే విడుదల చేయాలనీ కోరుతూ కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం పార్టీ ఇనచార్జ్ టి.జి.భరత్ అద్వర్యంలో కొనసాగుతున్న నిరసన నిరాహార దీక్షలకు సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు సంభందించిన అంశాన్ని మాత్రమే చర్చకు తీసుకొని రావాలనీ ప్రతిపక్ష తెలుగుదేశంపార్టీ సభ్యులు స్పీకర్ పోడియం దగ్గరకు వెళ్లి డిమాండ్ చేయగా మంత్రి అంబటి రాంబాబు, బాలక్రిష్ణపై మీసం దువ్వి, తొడగొట్టి సవాల్ చేశారు. ప్రతిపక్షం ఉండేది కేవలం ప్రజల పక్షాన సభలో గళం విప్పి మాట్లాడుతుంది. దానికి అధికార పక్షం సంయమనంతో సమాదానం ఇవ్వాల్సిన భాద్యత ఉంటుంది కానీ, రెచ్చగొట్టడం కేవలం చేతగానితనం మాత్రమేననీ అన్నారు. నీవు బాలయ్యబాబు తో సవాలు పూనుకున్నావు. ఇదే దోరణితో వ్యవహరిస్తే మీ నియోజకవర్గంలోనే యన్.బి.కె. ఫ్యాన్స్ అడుగుపెట్టనివ్వరనీ హెచ్చరించారు.కేవలం అమ్మాయిల కోసం ఒక అంబోతులా వ్యవహరించే నీవు, మహిళలను కించపరిచేలా 1 గంటకెంతా, అరగెంటకెంతా అని రేటుకట్టి మాట్లాడిన నీ గత ప్రసంగాలు సోషల్మీడియాలో వైరల్ అయ్యాయన్న విషయాన్ని మర్చిపోయావా? నీవు మంత్రిపదవికే అనర్హుడవు, నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న అంబటికి టి.యం.సి. అంటే ఏమిటో, కూసెక్కులు అంటే ఎమిటో తెలి యదనీ, రాష్ట్రంలో ఎన్ని ప్రాజెక్టులున్నాయో తెలియదు. ఎన్ని కాలువలున్నాయో. అవగాహన లేని నీలాంటి వారు రాష్ట్ర నీటిపారుదల మంత్రివి. నీలాంటి వాడిని మంత్రిపదవిలోకి తీసుకున్న జగన్మోహన్రెడ్డికి నీకంటే పనికిరాని వారు మరొకరు దొరకలేదా ? ఇప్పటికైనా అంబటిలాంటి వారిని పదవినుండి తొలగించాలనీ, ఇలాంటి వారు మంత్రిపదవిలో ఉండడం మన రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమనీ అన్నారు. ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్మెంట్లో ఏవిధమైన అవినీతికి పాల్పడలేదనీ, వారు అవినీతికి పాల్పడి ఉన్నట్లు ఏ ఒక్క ఆధారం చూపలేకున్నారనీ, ఈ రోజు రాష్ట్రంలోనే కాక యావత్ ప్రపంచదేశాలలో చంద్రబాబుకి మద్దతు తెలుపుతున్నారంటే చంద్రబాబు ఏ తప్పు చేయరనే నమ్మకమనీ, కనుక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పై పెట్టించిన సి.ఐ.డి. కేసును వెనక్కి తీసుకొని చంద్రబాబుని తక్షణమే విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె. నంద్యాల నాగేంద్రకుమార్, మంచాల కట్ట బాస్కరరెడ్డి, తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలతోపాటు జనసేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రేఖ, జనసేన నాయకులు . పాల్గొన్నారు.

# కెనడాలో మరో ఖలిస్థాన్ ఉగ్రవాది హతం..



## ఖలిస్థాన్ ఉగ్రవాది హత్య వెనుక లారెన్స్ బిష్ణోయ్ పాత్రపై అనుమానాలు..

న్యూఢిల్లీ: కెనడాలో బుధవారం రాత్రి జరిగిన గ్యాంగ్వార్‌లో మరో ఖలిస్థాన్ ఉగ్రవాది సుఖ్దూల్ సింగ్ అలియాస్ సుఖ దునెకె ప్రత్యర్థులు జరిపిన కాల్పుల్లో మృతి చెందాడు. ఈ హత్యకు పూర్తి బాధ్యత తమదేనని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

**మాదే బాధ్యత..**

కెనడాలో జరిగిన ముఠా కాల్పుల్లో ఖలిస్థా ఉగ్రావది సుఖ దునెకె హత్యకు గురయ్యాడు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా ఈ హత్య తామే చేయించామని చెబుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. గ్యాంగ్‌స్టర్లు గుర్లాల్ బ్రార్, విక్కీ ముద్దుకేరా హత్యలతో సుఖ దునెకెకు సంబంధముందని వాడు మాదకద్రవ్యాలకు బానిసాయి ఫేక్ వీసా మీద కెనడా పారిపోయాడని వాడు చేసిన తప్పులకు శిక్ష పడిందని మా శత్రువులు ఇక్కడే కాదు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా బ్రతకరని హెచ్చరించారు.

**లారెన్స్ పాత్రపై అనుమానాలు..**

గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ డ్రగ్స్ స్మగ్లింగ్ కేసు ఆరోపణల్లో అహ్మదాబాద్ జైలులో శిక్షను అనుభవిస్తున్నాడు. ప్రముఖ పంజాబీ సింగర్ సిద్ధూ మూస్వాలా హత్య కేసులో కూడా లారెన్స్ బిష్ణోయ్ నిందితుడిగా ఉన్నాడు. సోషల్ మీడియా పోస్టును బట్టి ఈ హత్య వెనుక లారెన్స్ బిష్ణోయ్ హస్తంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఖలిస్థానీ తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసు భారత్ కెనడా దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఈ హత్య జరగడం ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందోనని అక్కడి వారు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం అక్కడి వారికి ట్రావెల్ అడ్వైజరీ మార్గదర్శకాలు చేసి వీసా సేవలను నిలిపివేసింది.

**చిలికి చిలికి..**

భారత్ కెనడా మధ్య సంబంధాలు అంతకంతకు బలహీనపడుతున్నాయి. ఖలిస్థాన్ ఉద్యమం పేరిట ఖలిస్థానీ మద్దతుదారులు ఇందిరా గాంధీ హత్యోదంతాన్ని ర్యాలీగా నిర్వహించి వివాదానికి తెరతీశాయి. ఆనాడు భారత దేశం ఆ చర్యపై అభ్యంతరం వ్యక్తం చేసినా తేలిగ్గా తీసుకున్న కెనడా తర్వాత జరిగిన హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు భారత్ ఏజెంట్లు కారణమంటూ చేసిన వ్యాఖ్యలు తగువుకు ఆజ్యం పోశాయి. ఇంతలోనే మరో ఉగ్రవాది హత్య జరగడంతో కెనడా వీసాలను నిలిపివేసింది.



ఒట్టావా, సెప్టెంబర్ 21 : కెనడాలో మరో ఖలిస్థాన్ ఉగ్ర వాది హతమయ్యాడు. కెనడాలోని విన్నిపెగ్ పట్టణంలో రెండు గ్యాంగుల మధ్య చోటుచేసుకున్న గొడవలో ఖలిస్థాన్ ఉగ్రవాది సుఖ్దూల్ సింగ్ హత్యకు గురయ్యాడు. ఇప్పటికే ఖలిస్థాన్ ఉగ్ర వాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య.. భారత్-కెనడా మధ్య సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇప్పుడు మరో ఖలి స్థానీ హత్యకు గురికావడం కలకలం రేపుతోంది. కెనడాలో జూన్‌లో జరిగిన ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యకు భారత ప్రభుత్వ ఏజెంట్లతో సంబంధం ఉందని కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో ఆరోపించిన విషయం తెలిసిందే. ఇది తమ దేశంలోకి చొరబడటమే అవుతుందని ఆక్షేపించారు. ఈ వాదనను భారతదేశం తిప్పికొట్టింది. కెనడా, ఇండియాలు పరస్పరం దౌత్యవేత్తలను దేశం నుంచి బహిష్కరించాయి. కెనడాలో అత్యధిక సంఖ్యలో సిక్కులు ఉండటంతో ఖలీస్థానీల పట్ల కెనడా ప్రభుత్వం ఎటువంటి చర్యలకు దిగలేకపోవడం, నేతలు బహిరంగంగానే ఖలీస్థానీవాదులకు మద్దతు ప్రకటించడం సంక్లిష్ట పరిస్థితిని తెచ్చిపెట్టింది. ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య వాణిజ్య విద్యాకార్యకలాపాలపై ఈ పరిణామం తీవ్ర ప్రభావం చూపింది. ఈ మధ్యకాలంలో అమెరికా తరువాత అత్యధిక సంఖ్యలో భారతీయ విద్యార్థులు, ఐటి యువత ఎక్కువగా కెనడాకు వెళ్లుతున్నారు. వీసాల నిబంధనలు సరళీకృతంగా ఉండటంతో కెనడానే కార్యస్థలిగా ఎంచుకుంటున్నారు.

సుఖ్దూల్ సింగ్ అలియాస్ సుఖ దునెకె అనే ఖలిస్థాన్ తీవ్రవాది ముఠా తగాదాల్లో హత్యకు గురైనట్లు ఎన్ఐఎ వర్గాలు తెలిపాయి. అసలే కెనడా భారత్ దేశాల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యోదంతంపై కెనడా ప్రధాని చేసిన వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య విబేధాలను తారాస్థాయికి తీసుకెళ్లాయి. ఆ వివాదం సద్దుమణుగక ముందే మరో ఖలిస్థానీ తీవ్రవాది హత్య కలకలం సృష్టిస్తోంది. సుఖ్దూల్ సింగ్ అలియాస్ సుఖ దునెకె అనే ఖలిస్థాన్ తీవ్రవాది బుధవారం జరిగిన ముఠా తగాదాల్లో హత్యకు గురయ్యాడని విన్నిపెగ్‌లో ప్రత్యర్థి ముఠా జరిపిన దాడిలో సుఖా దుంకెన్ చనిపోయినట్లు ఎన్ఐఎ వర్గాలు తెలిపాయి. పంజాబ్లోని మోగాకు చెందిన సుఖ దునెకె 2017లో నకిలీ పాస్‌పోర్టు సాయంతో కెనడాలో ప్రవేశించి ప్రస్తుతం ఏ కేటగిరీ గ్యాంగ్‌స్టర్‌గా చెలామణి అవుతున్నాడు. కెనడాలోని ఉగ్రవాద సంస్థ ఎన్ఐఏ విడుదల చేసిన 43 మంది ఖలిస్థాన్ తీవ్రవాదుల జాబితాలో సుఖ దునెకె పేరు కూడా ఉంది. అంతేకాదు ఖలిస్తానీ తీవ్రవాది అర్షదీప్ డల్లాకు సుఖ్దూల్ అత్యంత సన్నిహితుడు.

కెనడాలో భారతీయులపై పెరుగుతున్న వ్యతిరేక కార్యకలాపాలు, రాజకీయ దృష్ట్యా అక్కడి భారతీయులకు ప్రయాణాలు విషయమై పలు జాగ్రత్తలను సూచించింది భారత్ విదేశాంగ శాఖ. ప్రయాణాలు చేయదలచుకున్న అక్కడి భారతీయులకు పలు మార్గదర్శకాలను సూచించింది భారత ట్రావెల్ అడ్వైజరీ కమిటీ.

### భారత్‌పై కెనడా ప్రధాని తీవ్ర వ్యతిరేకత



భారత్‌పై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ ప్రమేయం ఉందంటూ ఇటీవలే ట్రూడో తీవ్రమైన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ట్రూడో ఆరోపణలతో భారత్ కెనడా మధ్య దౌత్య యుద్ధానికి దారి తీసింది. అయితే, భారత్ విషయంలో ట్రూడో ముందు నుంచే వ్యతిరేక భావజాలంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు ఇటీవలే న్యూ ఢిల్లీ వేదికగా జరిగిన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు సందర్భంగా జరిగిన ఓ సంఘటన తాజా పరిస్థితులకు బలం చేకూరుస్తోంది. భారత్ నాయకత్వం వహించిన ప్రతిష్ఠాత్మక జీ20 సదస్సు ఈ నెల 910 తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన విషయం తెలిసిందే. ఈ సదస్సుకు హాజరైన ప్రపంచ దేశాధినేతలకు కేంద్రం గొప్ప ఆతిథ్యం ఇచ్చింది. అతిథుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్లోబల్ లీడర్‌కు పూర్తి భద్రతా ప్రొటోకాల్‌లతో ప్రెసిడెన్షియల్ సూట్‌తో కూడిన వీవీఐపీ హోటళ్లలో బస ఏర్పాటు చేసింది. ట్రూడోకు కూడా ఢిల్లీలోని లలిత్ హోటల్‌లో ప్రత్యేకంగా రూపొందించిన ప్రెసిడెన్షియల్ సూట్‌లో బస ఏర్పాటు కల్పించింది. అయితే, అందులో ఉండేందుకు కెనడా ప్రధాని నిరాకరించినట్లు కేంద్ర వర్గాలు తాజాగా వెల్లడించాయి. తనకోసం బుక్ చేసిన ప్రెసిడెన్షియల్ సూట్‌లో ట్రూడో బస చేయలేదని తెలిపాయి. బదులుగా భారత్‌లో ఉన్నంత సేపూ ఆయన అదే హోటల్‌లోని ఓ సాధారణ గదిలో బస చేసినట్లు పేర్కొన్నాయి. మరోవైపు జీ20 సమ్మిట్ సందర్భంగా ట్రూడోకు ఎన్నో షాకులు ఎదురయ్యాయి. ముఖ్యంగా సదస్సులో ఆయన వ్యవహార శైలి ముందు నుంచీ అంటీముట్టనట్టే ఉంది. సదస్సు తొలిరోజు రాష్ట్రపతి ఏర్పాటు చేసిన విందుకు కూడా ఆయన హాజరు కాలేదు. దీనికి కారణం చెప్పేందుకు కూడా కెనడా ప్రధానమంత్రి కార్యాలయం నిరాకరించింది. ప్రపంచ దేశాధినేతలు రాజ్‌ఘాట్‌లో నివాళులు అర్పించే సమయంలోనూ ట్రూడో ఎవరితోనూ పెద్దగా కలవలేదు. దీంతో ప్రధాని మోదీ ఆయన్ను చేయి పట్టుకొని అక్కడి విశేషాలను వివరించేందుకు ప్రయత్నించినా.. ట్రూడో సున్నితంగా చేయి వెనక్కి తీసుకున్నారు. ఇక జీ20 చివరి రోజు మోదీతో ద్వైపాక్షిత సమావేశం తర్వాత పరిస్థితి మరింత దిగజారింది. ఈ భేటీలో మోదీ నేరుగా ట్రూడో వద్దే భారత్ వ్యతిరేక శక్తులు కెనడాలో ఆశ్రయం పొందడాన్ని ప్రస్తావించారు. ఇది కెనడాకు కూడా ముప్పుగా మారుతుందని హెచ్చరించారు కూడా. ఇక భారత్ పర్యటన ముగించుకొని కెనడా బయలు దేరే చివరి క్షణంలో ట్రూడో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో మరో రెండు రోజులు ట్రూడో సహా ఆ దేశ ప్రతినిధులు ఇక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. వారు తిరిగి కెనడా వెళ్లేందుకు వీలుగా భారత్ తన 'ఎయిర్ ఇండియా వన్' విమానాన్ని వినియోగించుకోవాలని సూచించింది. అయితే, భారత్ సాయాన్ని కెనడా తిరస్కరించింది. చివరికి సుమారు 36 గంటల నిరీక్షణ తర్వాత తిరిగి కెనడా బయలుదేరి వెళ్లారు.

## తీవ్రవాదులకు స్వర్గధామంగా కెనడా



న్యూఢిల్లీ: ఖలిస్థానీ అంశంపై కెనడా వ్యవహరిస్తున్న తీరును భారత్ మరోసారి తీవ్రంగా తప్పుబట్టింది. ఆ దేశం తీవ్రవాదులు, అతివాదులకు స్వర్గధామంగా మారిందని ధ్వజమెత్తింది. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రికత్తలు నెలకొన్న వేళ.. కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరీందమ్ బాగ్చి ఈ వ్యవహారంపై గురువారం మీడియాతో మాట్లాడారు. ఖలిస్థానీ సానుభూతిపరుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉండొచ్చని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలు.. రాజకీయ ప్రేరేపితమేనని దుయ్యబట్టారు. ఇక, భద్రతాపరమైన పరిస్థితుల కారణంగానే కెనడియన్లకు వీసా సర్వీసులను నిలిపివేసినట్లు ధ్రువీకరించారు. భారత్‌పై కెనడా చేసిన ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమేనని అనిపిస్తోంది. హర్దీప్ సింగ్ నిజ్జర్ ఘటన గురించి ఆ దేశం ఎలాంటి అధికారిక సమాచారం ఇవ్వలేదు. కానీ, కెనడా గడ్డపై జరుగుతున్న నేరపూరిత కార్యకలాపాలు, వ్యతిరేక శక్తులకు సంబంధించి అన్ని ఆధారాలను ఆ దేశానికి ఇచ్చాం. గత కొన్నేళ్లుగా దాదాపు 20-25 మంది వ్యక్తులను మన దేశానికి అప్పగించాలని కెనడాను కోరాం. అయితే, అటు వైపు నుంచి ఎలాంటి స్పందనా లేదు. మన డిమాండ్లపై కెనడా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఆ దేశం వ్యవస్థీకృత నేరాలకు అడ్డాగా మారుతోంది. తీవ్రవాదులు, అతివాదులకు స్వర్గధామంగా ఉంటోంది. అంతర్జాతీయంగా పోతున్న పరువు గురించి కెనడా ఆలోచించుకోవాలి అని బాగ్చి దుయ్యబట్టారు.

**అందుకే వీసా సర్వీసుల నిలిపివేత..**

ఆ దేశంలో మన హైకమిషన్లు, కాన్సులేట్లను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు పెరుగుతున్నాయి. ఈ పరిణామాలు సాధారణ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నాయి. భద్రతాపరమైన ఉద్రిక్తతల కారణంగానే కెనడియన్ల వీసా దరఖాస్తులను ప్రక్రియలను హైకమిషన్లు, కాన్సులేట్లు పూర్తిచేయలేకపోతున్నాయి. అందుకే, అన్ని రకాల వీసాల జారీలను నిలిపివేశాం. ఇతర దేశాల నుంచి దరఖాస్తులు చేసుకునే కెనడియన్లకు కూడా వీసాలు ఇవ్వలేం. కెనడియన్లు భారత్‌కు రాకుండా అడ్డుకోవాలనేది మా విధానం కాదు. సరైన వీసాలతో (సస్పెన్షన్ ఉత్తర్వులకు ముందు జారీ అయిన వీసాలు) వారు ఎప్పుడైనా ఇండియాకు రావొచ్చు. కానీ, ఆ దేశంలోని పరిస్థితులు మన హైకమిషన్ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నాయి అని బాగ్చి వివరించారు.

**మన అంతర్గత వ్యవహారాల్లో కెనడా జోక్యం..**

కెనడాలో ఉన్న మన దౌత్యవేత్తల కంటే.. భారత్‌లో ఆ దేశ దౌత్యవేత్తల సంఖ్య చాలా ఎక్కువ. ఈ విషయంలో ఇరు దేశాల మధ్య సమానత్వం ఉండాలి. అంతేగాక, భారత అంతర్గత వ్యవహారాల్లో కెనడా దౌత్యవేత్తలు జోక్యం చేసుకుంటున్నారు. కెనడా తమ దౌత్య సిబ్బందిని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. ఇక, మన దేశంలో ఉన్న విదేశీ దౌత్యవేత్తలకు పూర్తి భద్రత కల్పిస్తున్నాం. కెనడా కూడా మన దౌత్యవేత్తల భద్రత పట్ల అంతే నిబద్ధతతో ఉండాలని మేం కోరుతున్నాం అని బాగ్చి వెల్లడించారు.

ఇక, ట్రూడో ఆరోపణలను ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లామని, ఆయన వాటిని తోసిపుచ్చారని తెలిపారు. కెనడాలోని భారత పౌరులకు అడ్వైజరీ జారీ చేశామని, ఎలాంటి సమస్య ఎదురైనా వారు కాన్సులేట్ను సంప్రదించొచ్చని చెప్పారు.



## నారీ శక్తికి వందనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 : మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుకు 215మంది సభ్యులు ఆమోదం తెలిపారు. ఇప్పటికే ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించనున్నారు. గురువారం మహిళా బిల్లుపై రాజ్యసభలో 10 గంటలకుపైగా చర్చ కొనసాగింది. అయితే నూతన పార్లమెంట్లో ఆమోదం పొంది చారిత్రాత్మక బిల్లు ఇది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. సుదీర్ఘ చర్చ తర్వాత ఈ బిల్లు బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందింది. ఈ బిల్లుపై ప్రతిపాదించిన సవరణలన్నీ కూడా రాజ్యసభలో ఉంచారు. లోక్‌సభలో ఈ బిల్లుకు అనుకూలంగా 454 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 2 ఓట్లు వచ్చాయి. ఈ బిల్లులో లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నదానిపై ఆమోదం లభించింది. బిల్లును ఆమోదించిన సందర్భంగా, ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్ఖర్ ప్రతి ఒక్కరినీ అభినందించారు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ రాజ్యాంగ (128వ సవరణ) బిల్లు, 2023ని రాజ్యసభలో



ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ బిల్లు మహిళా సాధికారతకు సంబంధించినదని, ఇది చట్టంగా మారిన తర్వాత 543 మంది సభ్యులున్న లోక్‌సభలో ప్రస్తుత మహిళా సభ్యుల సంఖ్య 82 నుంచి 181కి పెరుగుతుందని చెప్పారు. అలాగే, అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం సీట్లు రిజర్వ్ కల్పించనున్నారన్నారు.


దీని కింద ఎస్సీ-ఎస్టీ మహిళలకు కూడా రిజర్వేషన్లు వస్తాయని తెలిపారు. అందువల్ల జనాభా లెక్కలు, అలాగే డీలిమిటేషన్ ముఖ్యమైనవి. బిల్లు ఆమోదం పొందిన వెంటనే జనాభా లెక్కలు, డీలిమిటేషన్ జరుగుతాయి. ఇది రాజ్యాంగ ప్రక్రియ. మహిళలకు ఏయే సీట్లు రావాలో డీలిమిటేషన్ కమిషన్ నిర్ణయిస్తుంది. గురువారం రాజ్యసభలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై సుదీర్ఘ చర్చ జరిగింది.

**ఎంపీలందరికీ కృతజ్ఞతలు: ప్రధాని**

రాజ్యసభలో బిల్లుపై ఓటింగ్‌కు ముందు, ఈ బిల్లు దేశ ప్రజల్లో కొత్త విశ్వాసాన్ని కలిగిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మహిళా సాధికారత, మహిళా శక్తిని పెంపొందించడంలో అన్ని సభ్యులు, రాజకీయ పార్టీలు ముఖ్యమైన పాత్ర పోషించాయి. కానీ దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఈ బిల్లు పట్ల సానుకూలంగా ఆలోచించడం మన దేశ మహిళా శక్తికి కొత్త శక్తిని ఇవ్వబోతోంది. సభ్యులందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని, అయితే ఏయే సీట్లు ఇవ్వాలో, ఏది ఇవ్వకూడదో సెమీ జ్యుడీషియల్ బాడీ నిర్ణయించదని నడ్డా అన్నారు. దీనికి రెండు విషయాలు ముఖ్యమైనవి. జనాభా లెక్కలు, డీలిమిటేషన్. దీని తరువాత, పబ్లిక్ హియరింగ్ ఉండాలి, ఆపై సీట్లు, సంఖ్యలను నిర్ణయించాలి. అలాగే దానిని ముందుకు తీసుకెళ్లాలి అని అన్నారు.

**మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చలో విజయసాయి రెడ్డి విజ్ఞప్తి**



రాజ్యసభ, రాష్ట్రాల శాసన మండలిలో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని వైఎస్సార్సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజ్యసభలో గురువారం మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లుకు విస్పష్టంగా మద్దతు తెలుపుతోందని ఆయన ప్రకటించారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించిన ఈ బిల్లు రాజ్యసభ, రాష్ట్రాల శాసనమండలిలో మహిళల రిజర్వేషన్‌ను విస్మరించడం తగదని అన్నారు. రాజ్యసభ, మండలిలో సభ్యులు తమ టర్మ్ పూర్తవగానే రిటైర్ అవుతుంటారు. అందువలన రెండేళ్ళకు ఒకసారి ఖాళీలు ఏర్పడుతుంటాయని అన్నారు. కాబట్టి రాజ్యసభ, మండళ్ళలో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 80, 171లను సవరించాలని ఆయన న్యాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. చట్ట సభలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించే చారిత్రాత్మకమైన బిల్లును ఈరోజున సభలో ప్రవేశపెట్టినందున ప్రతి ఏటా జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మాదిరిగానే చరిత్రలో మహిళల ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా సెప్టెంబర్ మాసాన్ని చారిత్రక మహిళా మాసంగా జరుపుకునేలా ప్రకటించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## చర్చించే ధైర్యం మాకుంది..!



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 : చైనా నుంచి ఎదురవుతున్న సరిహద్దు సవాళ్లపై పార్లమెంటులో చర్చకు నరేంద్ర మోదీ ప్రభుత్వం నిరాకరిస్తోందంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తోన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతోన్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అంతరిక్ష రంగంలో భారత విజయాలపై రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ లోక్‌సభలో చర్చను ప్రారంభించగా.. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి కల్పించుకుని చైనాతో సరిహద్దు ప్రతిష్టంభనను ప్రస్తావించారు. దీనిపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. చైనాతో సరిహద్దు వివాదంపై చర్చించే ధైర్యం తమకు ఉందని వ్యాఖ్యానించారు. 'చంద్రయాన్-3' సహా భారత్ సాధించిన ఆయా అంతరిక్ష విజయాలపై కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్ గురువారం లోక్‌సభలో చర్చను ప్రారంభించారు. దేశ సరిహద్దు భద్రత, దేశ సరిహద్దును రక్షించడంలో సైన్స్ పాత్రను ప్రస్తావించారు. ఈ సందర్భంలో లోక్‌సభలో విపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి జోక్యం చేసుకుంటూ.. చైనాతో సరిహద్దు వివాదాన్ని లేవనెత్తారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చించాలని డిమాండ్ చేశారు. దీనికి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ.. ''నాకు ధైర్యం ఉంది. చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను.'' అని స్పష్టం చేశారు.

**సరిహద్దు వివాదం.. కొన్ని చోట్ల ఇప్పటికీ ఉద్రిక్త పరిస్థితులే: జైశంకర్**

ఇదిలా ఉండగా.. 2020లో గల్వాన్ ఘర్షణల అనంతరం భారత్- చైనాల ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన విషయం తెలిసిందే. ఇరుదేశాల సైనిక అధికారుల మధ్య విడతలవారీ చర్చలతో సరిహద్దులోని కొన్నిచోట్ల వివాద పరిష్కారాలు జరిగాయి. అయితే, ఇప్పటికీ అయిదారు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు ఇటీవల విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి జైశంకర్ వెల్లడించారు. మరోవైపు.. చైనాతో సరిహద్దు వివాదం అంశాన్ని ప్రతిపక్షాలు లేవనెత్తుతూనే ఉన్నాయి. ఈ అంశంపై పార్లమెంటులో చర్చించాలంటూ డిమాండ్ చేస్తున్నాయి.

## నేను సిద్ధం.. వారిద్దరూ భారత్‌తో తొలి వన్డే ఆడరు: ఆసీస్ కెప్టెన్ కమిన్స్



మూడు వన్డేల సిరీస్ ఆడేందుకు ఆస్ట్రేలియా ఇప్పటికే భారత్‌కు చేరుకుంది. వరల్ కప్ టోర్నీకి ముందు ఇరు జట్లకు ఇది గొప్ప సాధన కానుంది. భారత్‌తో వన్డే సిరీస్ సందర్భంగా ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ విలేకరులతో మాట్లాడాడు. తొలి వన్డేకు ఇద్దరు ఆటగాళ్లు అందుబాటులో ఉండటం లేదని.. తన మణికట్టుకు అయిన గాయం పూర్తిగా నయమైనట్లేనని కమిన్స్ తెలిపాడు. తన జట్టు ఆటగాళ్ల ఫామ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ''ఇప్పుడు నేను చాలా ఫిట్‌గా ఉన్నా. నా మణికట్టు గాయం పూర్తిగా నయమైంది. వంద శాతం మ్యాచ్ కోసం సిద్ధంగా ఉన్నా. మూడు మ్యాచుల్లోనూ ఆడతానని భావిస్తున్నా. అయితే, మా జట్టులో కొందరు తొలి మ్యాచ్‌కు అందుబాటులో ఉండరు. మిచెల్ స్టార్క్, గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఆడటం లేదు. వరల్ కప్ నాటికి ప్రతి ఒక్కరికీ మ్యాచ్ ఆడే అవకాశం కల్పించడమే మా లక్ష్యం. స్టీవ్ స్మిత్ కూడా సిద్ధంగా ఉన్నాడు. తప్పకుండా శుక్రవారం మ్యాచ్ ఆడతాడు. కామెరూన్ గ్రీన్, స్టాయినిస్, మిచెల్ మార్ష్ పేస్ ఆల్రౌండర్లు ఉండటం వరల్ కప్లోనూ మాకు కలిసొస్తుంది. దక్షిణాఫ్రికాతో సిరీస్లో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన లబుషేన్ వరల్ కప్ జట్టులోనూ స్థానం సంపాదిస్తాడని ఆశిస్తున్నా. సౌతాఫ్రికా పర్యటనలో మార్నస్ లబుషేన్ కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు భారత్తో సిరీస్లోనూ మూడు మ్యాచుల్లో అవకాశం ఇస్తాం. వరల్ కప్లో అవకాశం అందిపుచ్చుకోవడానికి ఇదొక అవకాశం. ఈ సిరీస్ విజేతగా నిలవాలనేదే లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగని వరల్ కప్ ముందు ఆటగాళ్లపై ఒత్తిడి పెట్టదల్చుకోలేదు. విభిన్న కాంబినేషన్లను ప్రయత్నిస్తాం. మిచెల్ మార్ష్ నాయకత్వంలో ఆసీస్ జట్టు దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్ ఆడింది. అయితే, వన్డేల్లో శుభారంభం దక్కినా చివరికి సిరీస్ను కోల్పోయాం. ఇప్పుడు మాత్రం అలాంటిది పునరావృతం కాకుండా చూస్తాం'' అని కమిన్స్ తెలిపాడు.

## బంగ్లాదేశ్ టెక్నికల్ కన్సల్టెంట్‌గా శ్రీధరన్ శ్రీరామ్..

### వరల్డ్ కప్ నుంచి నోకియా ఔట్!



వన్డే ప్రపంచకప్ సందర్భంగా బంగ్లాదేశ్ జట్టు కీలక నిర్ణయం తీసుకుంది. భారత మాజీ క్రికెటర్ శ్రీధరన్ శ్రీరామ్ను తమ జట్టుకు టెక్నికల్ కన్సల్టెంట్‌గా నియమించుకుంది. గతంలో బంగ్లాకు టీ20 ప్రధాన కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించిన అనుభవం అతడికుంది. ఈ మేరకు బంగ్లా క్రికెట్ బోర్డు ఓ ప్రకటన విడుదల చేసింది. ''శ్రీరామ్‌ను మా జట్టుకు టెక్నికల్ కన్సల్టెంట్‌గా నియమించుకున్నాం. వరల్డ్ కప్‌లో అతడి సేవలను ఉపయోగించుకుంటాం'' అని బంగ్లాదేశ్ బోర్డు డైరెక్టర్ ఖలీద్ మహమ్మద్ వెల్లడించారు. గతేడాది టీ20 ప్రపంచకప్ ముందు కూడా ఆ దేశం శ్రీరామ్‌ను ఇదే పదవిలో నియమించుకుంది.

### దక్షిణాఫ్రికాకు ఎదురు దెబ్బ

వన్డే ప్రపంచ కప్ ముంగిట దక్షిణాఫ్రికా జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టులో కీలక పేసర్లు ఆన్రిచ్ నోకియా, సిసిందా మగల గాయాల కారణంగా ప్రపంచకప్నకు దూరమయ్యారు. ఈ మేరకు దక్షిణాఫ్రికా వన్డే టీమ్ ప్రధాన కోచ్ రాబ్ వాల్టెర్ తెలిపారు. వీరిద్దరి స్థానంలో ఆడిల్ పెహ్లూక్వాయో, లీజాద్ విలియమ్స్ను రిప్లేస్ చేస్తున్నట్లు వెల్లడించారు. ''కీలకమైన పేసర్లు లేకపోవడం మమ్మల్ని తీవ్ర నిరుత్సాహానికి గురి చేస్తోంది. వారిద్దరూ నాణ్యమైన ఫాస్ట్ బౌలర్లు. అయితే, త్వరగా కోలుకుని జట్టులోకి రావాలని కోరుకుంటున్నా. పెహ్లూక్వాయో, లీజాద్కు అవకాశం కల్పించాం' అని రాబ్ వ్యాఖ్యానించాడు.

# ఆసీస్‌తో మ్యాచ్‌కు అంతా రెడీ.. ఈ సిరీస్ వారికి అగ్ని పరీక్ష!

భారత్-ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ శుక్రవారం జరగనుంది. అయితే ఈ మ్యాచ్ టీమ్ఇండియాలోని కొందరు ఆటగాళ్లకు కీలకం కానుంది.

### అది ఎవరంటే!

ప్రపంచంలో మేటి జట్లలో ఒకటైన ఆస్ట్రేలియాతో.. భారత్ ప్రపంచకప్ కంటే ముందు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ శుక్రవారం ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. అయితే ఈ సిరీస్‌లో తొలి రెండు వన్డే మ్యాచ్‌లకు రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ సహా.. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యకు మేనేజ్‌మెంట్ విశ్రాంతినిచ్చింది. దీంతో ఈ మ్యాచ్‌ల్లో జట్టుకు కేఎల్ రాహుల్ నాయకత్వం వహిస్తాడు. అయితే మెగాటోర్నీ కంటే ముందు.. ప్లేయర్ల విషయంలో జట్టు మేనేజ్మెంట్ ఓ అంచనాకు రావడానికి ఈ సిరీస్ ఉపయోగపడనుంది.

### ఛాన్స్ ఎవరికో.. సెప్టెంబర్ 28 వరకు

ప్రపంచకప్ స్క్వాడ్‌లో మార్పులు చేసుకునేందుకు ఐసీసీ వీలు కల్పించింది. ఆయితే ఈ సిరీస్‌కు ఎంపికైన స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, బ్యాటర్ తిలక్ వర్మ, ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్‌కు.. మెగాటోర్నీలో ఎంట్రీ ఇచ్చేందుకు ఛాన్స్ ఉంది. ఎలాగంటే శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ గాయాల నుంచి ఇంకా కోలుకున్నట్లు లేరు. కానీ వీరిద్దరూ ప్రపంచకప్ స్క్వాడ్‌లో ఉన్నారు. ఒకవేళ వీరు సెప్టెంబర్ 28 లోపు పూర్తి స్థాయిలో గాయం నుంచి కోలుకోకపోతే.. వరల్ కప్పు దాదాపు దూరమైనట్లే. దీంతో ప్రతిభ ఆధారంగా ఈ ముగ్గురిలో మేనేజ్‌మెంట్ ఎవరో ఇద్దరి వైరు మొగ్గు చూపవచ్చు.







తుదిజట్టు ఎలా ఉండనుంది.. ఆసీస్‌తో మొదటి మ్యాచ్‌లో ఎవరిని బరిలోకి దింపాలన్నది మేనేజ్‌మెంట్ సవాలే. ఆసియా క్రీడల్లో భారత్‌కు కెప్టెన్‌గా ఎంపికైన రుతురాజ్ గైక్వాడ్ కూడా ఈ సిరీస్కు ఎంపికయ్యాడు. కానీ రుతురాజ్ తుది జట్టులో ఉండేందుకు తక్కువ ఛాన్స్ ఉంది. అయినప్పటికీ జట్టుతోపాటు ఉండటం వల్ల.. అతడికి ఈ అనుభవం ఆసియా గేమ్స్లో ఉపయోగపడవచ్చు. ఇక శుభ్‌మన్ గిల్‌తో పాటు ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశాలున్నాయి. వన్ డౌన్‌లో కెప్టెన్ రాహుల్ వచ్చినా.. నాలుగో స్థానంలో అయ్యర్ లేదా తిలక్ ఆడవచ్చు. సూర్యకుమార్ యాదవ్ ఎప్పటిలాగే మిడిలార్డర్‌లోనే ఉండనున్నాడు. ముగ్గురు స్పిన్నర్లు కావాలనుకుంటే.. జడేజా, సుందర్, అశ్విన్ ఉంటారు. ఇక పేస్ విభాగాన్ని బుమ్రా, సిరాజ్, షమీ చూసుకుంటారు.

మ్యాచ్ ఎప్పుడు.. ఎక్కడ? సెప్టెంబర్ 22 శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు భారత్-ఆస్ట్రేలియా మధ్య తొలి వన్డే ప్రారంభం కానుంది. ఈ పోరుకు మొహాలీ స్టేడియం వేదికకానుంది. ఇక స్పోర్ట్స్ 18 ఛానల్‌తోపాటు జియో సినిమా ఓటీటీలో లైవ్ చూడొచ్చు.

### తుది జట్టు (అంచనా) :

భారత్.. కేఎల్ రాహుల్ (కెప్టెన్), శుభ్మన్ గిల్, ఇషాన్ కిషన్, శ్రేయస్/తిలక్, సూర్యకుమార్ యాదవ్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, వాషింగ్టన్ సుందర్, బుమ్రా, సిరాజ్, షమీ/శార్దూల్.

## శుభ్‌మన్ గిల్ తదుపరి కోహ్లీ కావాలనుకుంటున్నాడు..

- ప్రపంచకప్‌లో దంచికొడతాడు



ప్రస్తుతం భారత క్రికెట్లో ప్రతిభావంతులైన యువ క్రికెటర్ల జాబితాలో శుభ్మన్ గిల్ ముందువరుసలో ఉంటాడనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఈ 24ఏళ్ల కుర్రాడు కొంతకాలంగా నిలకడగా ఆడుతున్నాడు. ఈ ఏడాది ఐపీఎల్లో టాప్ స్కోరర్గా నిలిచిన గిల్.. ఇటీవల ముగిసిన ఆసియా కప్లో 75.50 సగటుతో 302 పరుగులు చేశాడు. మరో రెండు, మూడేళ్లలో సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైరయ్యే అవకాశం ఉంది. దీంతో టీమ్ఇండియా భవిష్యత్ స్టార్గా ఎదుగుతున్న గిల్ గురించి భారత మాజీ క్రికెటర్ సురేశ్ రైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. శుభ్మన్ గిల్ తదుపరి విరాట్ కోహ్లీ కావాలనుకుంటున్నాడని అభిప్రాయపడ్డాడు. రాబోయే వన్డే ప్రపంచకప్‌లో అత్యంత ముఖ్యమైన ఆటగాళ్లలో గిల్ కూడా ఉంటాడని పేర్కొన్నాడు. ''గిల్ గత ఏడాదిన్నరగా నిలకడగా ఆడుతున్నాడు. మధ్యలో వెస్టిండీస్ టూర్లో కాస్త ఇబ్బందిపడ్డాడు. కానీ, ఆసియా కప్తో తిరిగి ఫామ్ అందుకుని మంచి స్కోర్లు చేశాడు. అతను సానుకూలంగా కనిపిస్తున్నాడు. ఫుట్వర్క్ కూడా బాగుంది. సునాయాసంగా 50, 100 పరుగులు చేస్తున్నాడు. రానున్న వన్డే ప్రపంచకప్లో అతి ముఖ్యమైన ఆటగాళ్లలో శుభ్మన్ గిల్ కూడా ఉంటాడు. అతను స్టార్ ఆటగాడిగా ఎదగాలని, తదుపరి విరాట్ కోహ్లీ కావాలనుకుంటున్నాడని నాకు తెలుసు. ఇప్పటికే అలాంటి వాతావరణం ఏర్పడింది. ప్రపంచకప్ తర్వాత మనం తరచూ అతని గురించే మాట్లాడుకుంటాం. అతని హ్యాండ్ పవర్ బలంగా ఉంది. ఆ బలాన్ని ఉపయోగించి బలమైన షాట్లు ఆడతాడు. అతనికి ఎక్కడ బౌలింగ్ వేయాలో స్పిన్నర్లకు తెలియదు. ఫాస్ట్ బౌలర్లు బంతిని స్వింగ్ చేయకపోతే నేరుగా లేదా ఫ్లిక్తో వాటిని బాగా ఆడగలడు. గిల్ దూకుడు ఇక్కడితో ఆగదు. 2019 ప్రపంచకప్లో రోహిత్ శర్మ దంచికొట్టాడు. గిల్ ఈ ప్రపంచకప్లో రోహిత్ మాదిరిగానే రాణిస్తాడు. అతను ఓపెనర్ కావడంతో 50 ఓవర్లు బ్యాటింగ్ చేసేందుకు అవకాశం దొరికింది. అతడికున్న అడ్వాంటేజ్ ఇదే'' అని సురేశ్ రైనా జియో సినిమాతో అన్నాడు. గిల్ సెప్టెంబరు 22 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డేల సిరీస్పై దృష్టిపెట్టాడు. అక్టోబర్ 5 నుంచి వన్డే ప్రపంచకప్ ప్రారంభం కానుంది.

ప్రముఖ నటి త్రిష సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విటర్)లో పెట్టిన తాజా పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. పరోక్షంగా సమాధానం ఇవ్వడంతో ఏం జరిగిందన్న సందేహం నెటిజన్లలో నెలకొంది. ''డియర్.. నువ్వేంటో, నీ టీమ్ ఏంటో నీకు తెలుసు'. రూమర్స్ ఆపండి'' అని ఆమె పోస్ట్లో పేర్కొన్నారు. మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ఓ నిర్మాతను త్రిష పెళ్లి చేసుకోనున్నారంటూ ఇటీవల వార్తలు చక్కర్లు కొట్టాయి. సోషల్ మీడియాలో సంబంధిత పోస్టు వైరల్‌గా మారాయి. ఇవి త్రిష దృష్టికి వెళ్లగా ఆమె స్పందించారని కొందరు అభిమానులు అభిప్రాయపడగా.. సినిమాల విషయంలో తనకు వ్యతిరేకంగా వ్యహరిస్తున్న పీఆర్ టీమ్ గురించి ఇలా పరోక్షంగా పోస్ట్ పెట్టారంటూ కోలీవుడ్ మీడియా పేర్కొంది. ఎవరినుద్దేశించి ఆ కామెంట్ చేశారో త్రిషకే తెలియాలని పలువురు నెటిజన్లు అన్నారు. త్రిష పెళ్లి విషయంలో రూమర్స్ రావడం ఇదే తొలిసారి కాదు. గతంలో పలుమార్లు ఆమె వివాహం గురించి ఊహాగానాలు వచ్చాయి. ఓ సందర్భంలో వాటిపై స్పందిస్తూ.. అవన్నీ వదంతులంటూ ఖండించారు. ఫోకస్ అంతా సినీ కెర్పీనే ఉందని, ఒకవేళ వివాహబంధంలోకి అడుగుపెట్టాలని నిర్ణయించుకుంటే తప్పకుండా ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తామని త్రిష తెలిపారు. కెరీర్ ప్రారంభించి 20 ఏళ్లపైగానే అవుతున్నా ఇప్పటికీ హీరోయిన్‌గా కొనసాగుతూ ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు త్రిష. 'పొన్నియిన్ సెల్వన్ 2'తో ఇటీవల ప్రేక్షకులను పలకరించిన ఆమె త్వరలో 'లియో'తో సందడి చేయనున్నారు. విజయ్ హీరోగా దర్శకుడు లోకేశ్ కనగరాజ్ రూపొందిస్తున్న ఈ చిత్రం అక్టోబరు 19న విడుదల కానుంది. తాను ప్రధాన పాత్రలో నటించిన 'ది రోడ్' రిలీజ్‌కు రెడీ అవుతోంది. మరోవైపు, 'రామ్: పార్ట్ 1'లో మలయాళ అగ్ర నటుడు మోహన్‌లాల్ సరసన త్రిష నటిస్తున్నారు. 'ఐడెంటిటీ', మరో రెండు తమిళ సినిమాలు ఆమె ఖాతాలో ఉన్నాయి.




చర్చనీయాంశంగా త్రిష పోస్ట్.. పెళ్లి వార్తల గురించేనా..?

మనం సినిమా manamcinema

## సాయి పల్లవి పెళ్లిపై రూమర్స్.. ఆ డైరెక్టర్ క్లారిటీ!



నటి సాయిపల్లవి పెళ్లిపై తాజాగా నెట్టింట పలు వార్తలు హల్‌చల్ చేశాయి. ఆమె ఓ దర్శకుడితో ఉన్న ఫొటోను షేర్ చేసి కొందరు నెటిజన్లు ఈ రూమర్స్‌ను ట్రెండ్ చేశారు. అయితే వీటిపై 'విరాటపర్వం' దర్శకుడు వేణు ఊడుగుల క్లారిటీ ఇచ్చారు. ఈ మధ్య కాలంలో సెలబ్రిటీల పెళ్లిపై అనేక రూమర్స్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. కోలీవుడ్ నటి సాయి పల్లవికి తమిళ దర్శకుడికి వివాహం అంటూ కొందరు నెటిజన్లు ప్రచారం చేయడం ప్రారంభించారు. అయితే, ఆ వార్తలో ఎటువంటి వాస్తవం లేదని క్లారిటీ వచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే ?



### ఆ ఒక్క ఫొటో వల్ల..

తమిళ స్టార్ హీరో శివ కార్తికేయన్‌తో కలిసి సాయి పల్లవి 'SK 21' అనే సినిమాలో కనిపించ నున్నారు. దీనికి రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించనున్నారు. ఈ క్రమంలో తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమం గ్రాండ్‌గా జరిగింది. అందులో భాగంగా చిత్ర బృందంతో పాటు సాయిపల్లవి, దర్శకుడు కూడా మెడలో దండలు వేసుకుని ఫొటోలు దిగారు. అయితే ఈ ఫొటోను కొందరు నెటిజన్లు సగం వరకు క్రాప్ చేసి.. ఆమె పెళ్లి అంటూ నెట్టింట రూమర్స్ సృష్టించారు. దీంతో ఓవర్‌నైట్‌లో ఈ విషయం సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అయ్యింది. అయితే ఇదే విషయంపై 'విరాటపర్వం' దర్శకుడు వేణు ఊడుగుల తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఆ ఫొటోను సినిమా ప్రారంభం సందర్భంగా తీయించు కున్నట్లు తెలుపుతూ ఓ పోస్ట్‌ను తన సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీంతో సాయి పల్లవి ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. ఇటువంటి ఫేక్ న్యూస్‌ను ట్రెండ్ చేసేవాళ్ల పని పట్టాలంటూ నెట్టింట కామెంట్లు పెడుతున్నారు.

## కొత్త పార్లమెంట్‌లో మెరిసిన తమన్నా..

### 'మహిళా బిల్లు'పై హర్షం



సినీనటి తమన్నా నూతన పార్లమెంట్ భవనాన్ని గురువారం సందర్శించారు. తనకు అందిన ఆహ్వానం మేరకు పార్లమెంట్ కొత్త భవనానికి విచ్చేసిన ఈ 'జైలర్' నటి.. ఎర్ర రంగు చీరలో మెరిశారు. ఆమె పార్లమెంట్ భవనం వద్దకు చేరుకోగానే అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులు ఆమెను పలకరించారు. ఈ సందర్భంగా తమన్నా మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిలు లోక్‌సభలో ఆమోదం పొందడం శుభపరిణామమన్నారు. ఈ చారిత్రక బిల్లును తీసుకొచ్చిన మోదీ సర్కార్పై ప్రశంసలు కురిపించారు. తాజా రిజర్వేషన్ల బిల్లుతో మహిళలకు మరింత సాధికారత లభిస్తుందని.. ఈ బిల్లు సామాన్యులు సైతం రాజకీయాల్లో చేరేలా స్ఫూర్తినిస్తుందని వ్యాఖ్యానించారు. తమన్నాతో పాటు మరో నటి దివ్యా దత్తా కూడా ఉన్నారు. మరోవైపు, నూతన పార్లమెంట్ భవనంలో సభా కార్యకలాపాలు మొదలైన తర్వాత మంగళవారం బాలీవుడ్ నటి కంగనా రనౌత్ ప్రత్యేక సెషన్కు హాజరైన విషయం తెలిసిందే. అలాగే, సినీతారలు షెహ్నాజ్ గిల్, భూమి పెడ్నేకర్ నిన్న పార్లమెంట్ భవనం వద్దకు విచ్చేసి కేంద్రం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రశంసలు కురిపించారు.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.